ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 సంచిక - 57 బుధవారం 26 నవంబర్ 2025 పేజీలు - 8 వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +

మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి
# అయోధ్య



- రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో మానిన శతాబ్దాల నాటి గాయాలు
- అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ..

**అయోధ్య, నవంబర్ 25 :**
భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం 2లో

## రాయలసీమలో ఉద్యాన పంటలను
# ప్రోత్సహిద్దాం
### పూర్వోదయ పథకం ద్వారా ఉద్యాన పంటల అభివృద్ధి
### 92 క్లస్టర్ల ద్వారా ఉద్యాన సాగును కార్యాచరణ



**అమరావతి, నవంబర్ 25 :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంత రైతులకు శుభవార్త చెప్పారు. రాయలసీమ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ పూర్వోదయ పథకం కింద ఉద్యాన పంటల అభివృద్ధి పైన ప్రత్యేకంగా దృష్టి సారించి రైతులకు ఆదాయం వచ్చే ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.రాయలసీమ ప్రాంతంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు సీఎం చంద్రబాబు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఇవ్వవలసిన సబ్సిడీలు, మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు, ఫుడ్ (మిగతా 2లో)

# మరో మూడు జిల్లాలు
### మార్కాపురం, మదనపల్లె, పోలవరం ఏర్పాటు...
### కేబినేట్ సబ్ కమిటీ ప్రతిపాదనలకు సిఎం అంగీకారం.....



**అమరావతి, నవంబర్ 25 :**
ఎపిలో కొత్తగా మూడు జిల్లాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా ఈ జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. భముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా మూడు జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముందు నుంచి చెబుతున్నట్టుగా మార్కాపురం, మదనపల్లి జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు అంగీకరించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సమీక్ష నిర్వహించిన అనంతరం మార్పులు చేర్పులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయించారు. కర్నూలు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా.. ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఓకే చెప్పారు. రెవెన్యూ డివిజన్ల,జిల్లాల నోటిఫికేషన్‌ను విడుదల కానుంది.

# అండగా వుంటా అధైర్య పడొద్దు
### పులివెందులలో ప్రజాదర్బార్..జగన్‌ను కలిసేందుకు భారీగా తరలివచ్చిన జనం



**పులివెందుల, నవంబర్ 25 :**
వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాకతో పులివెందుల జనసందోహంగా మారింది. భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ.. 'నేనున్నాను' అంటూ భరోసాతో పాటు ధైర్యాన్ని కల్పించారు.
పులివెందుల చుట్టుపక్కల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన వైఎస్ జగన్.. వారి యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విన్నారు. వారికి భరోసా కల్పించారు. స్వయంగా పరిష్కరించగల వాటికి తక్షణమే స్పందించారు. వారి సమస్య పరిష్కారానికి ఏం చెయ్యాలో పక్కనే ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డికి సూచించారు.ప్రభుత్వం నుంచి తమకు (మిగతా 2లో)

## వైకుంఠ ఏకాదశి
# దర్శనాలు
### డిసెంబర్ 30నుంచి 8 వరకు దర్శన భాగ్యం



**తిరుమల, నవంబర్ 25 :**
వైకురం ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు వైకుంఠ ద్వారా దర్శనాలు కల్పించనున్నట్లు టిటిడి వెల్లడించింది. మొదటి మూడ్రోజులు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా, ఆ తర్వాత ఏడు రోజులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 ద్వారా సర్వదర్శనాలు ఉంటాయని పేర్కొంది. ఈ క్రమంలో తొలి మూడ్రోజులు ఎస్ఈడీ, శ్రీవాణి దర్శనాలు రద్దు చేయనున్నట్లు తెలిపింది. ప్రోటోకాల్ ప్రముఖులు మినహా వీఐపీ దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. వైకుంఠ ద్వార దర్శన రోజులైన డిసెంబర్ (మిగతా 2లో)

# శాంతినే కోరుకుంటాం
### దేశ భద్రత విషయంలో మాత్రం రాజీపడబోం
### సిక్కు గురువు గురు తేగ్ బహదూర్ బలిదాన దినోత్సవంలో మోడీ



**కురుక్షేత్రం, నవంబర్ 25 :**
మా ప్రభుత్వం శాంతిని కాంక్షిస్తోందని, కానీ.. దేశ భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఆపరేషన్ సిందూర్ దీనికి అతిపెద్ద ఉదాహరణ అని పేర్కొన్నారు. సిక్కు గురువు గురు తేగ్ బహదూర్ 350వ బలిదాన దినం సందర్భంగా హరియాణాలోని కురుక్షేత్రలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పేరిట ప్రత్యేక నాణెం, స్మారక స్టాంపును ప్రధాని మోదీ విడుదల చేశారు. సత్యం, న్యాయం, విశ్వాసాల పరిరక్షణను తన ధర్మంగా భావించి దానికోసం గురు తేగ్ బహదూర్ జీవితాన్ని త్యాగం చేశారని చెప్పారు. ఈరోజు ఉదయం రామాయణ నగరం అయోధ్యలో ఉన్నాను. ఇప్పుడు కృష్ణుడి నేల కురుక్షేత్రపై ఉన్నాను. రామమందిరంపై సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన రోజు కర్తార్‌పుర్ కారిడార్ ప్రారంభోత్సవం కోసం పంజాబ్‌లోని డేరా బాబా నానక్‌కు వెళ్లాను. ఆలయ నిర్మాణానికి మార్గం సుగమం కావాలని, రామభక్తులందరి ఆకాంక్షలు నెరవేరాలని ప్రార్థించాను. ఆ రోజు రామ మందిరానికి అనుకూలంగా తీర్పు వచ్చింది' అని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. నేడు మళ్లీ తనకు 'సిక్కు సంగత్' నుంచి ఆశీర్వాదాలు పొందే అవకాశం లభించిందన్నారు. 'సత్యం, ధర్మం పరిరక్షణకు కృష్ణ భగవానుడు నిలిచిన గడ్డ ఇది. గురు తేగ్ బహదూర్ సైతం సత్యం, ధర్మ, మత విశ్వాసాల పరిరక్షలుగా నిలిచారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని గురు తేగ్ బహదూర్ స్మారక తపాలా బిల్ల, నాణెం విడుదల

# భారతదేశానికి పునాది
### మన మూలాల్లోకి తిరిగి కనెక్ట్ అవుదాం...అయోధ్య ధ్వజ్ ఆరోహణపై పవన్



**అమరావతి, నవంబర్ 25 :**
మన సంస్కృతి, నాగరికత భారత దేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా (మిగతా 2లో)

# పల్లె వర్సెస్ దుద్దుకుంట
### సోషల్ మీడియా వేదికగా గురుశిష్యుల గొడవ



**పుట్టపర్తి, నవంబర్ 25 :**
5 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేశావ్ ఏనాడైనా 5నిమిషాలైనా అసెంబ్లీలో మాట్లాడావా శ్రీధర్... పల్లె సింధూర చూడు ఎలా మాట్లాడిందో.. ఎన్ని సమస్యలపై మాట్లాడిందో చూడు.. ఆమె ఒక లెజెండ్... మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి..

వీడియోకోసం పల్లె రఘునాథరెడ్డి ఫోటో టచ్ చేయండి

వీడియోకోసం దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఫోటో టచ్ చేయండి



మీరు చెప్పినట్టుగానే కేవలం ఐదు నిమిషాలపాటు మాట్లాడింటేనే పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి రూ 6వేల కోట్లు పనులు తెచ్చా.. జిల్లాను తీసుకొచ్చా... ఇక గంటల కొద్దీ మాట్లాడివుంటే ఇంకేం జరిగేదో.. నీ ఊహకే వదిలేస్తున్నా సార్.. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి..

# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య



(మొదటి పేజి (తరువాయి)

లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంథాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

**అంగరంగ వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం 22 అడుగుల కాషాయ జెండా ఆవిష్కరణ**

అయోధ్యలో కాషాయ ధ్వజారోహణ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ.. అయోధ్యకు చేరుకున్నారు. రామ మందిర నిర్మాణ పనుల్లో భాగంగా ఆలయ శిఖరంపై కాషాయ ధ్వజాన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు. ఆలయ పనులు పూర్తయ్యాయనడానికి గుర్తుగా ఈ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. అయోధ్య శ్రీరామ్‌లల్లా ప్రధాన ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామాలయంపై 22 అడుగుల కాషాయ జెండాను మోడీ ఆవిష్కరించారు. రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. 'ధ్వజ్ ఆరోహణ్' కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా లంబకోణ త్రిభుజాకారంలో సూర్యుని చిహ్నాన్ని కలిగి ఉంది. శాశ్వత శక్తి, దైవిక తేజస్సు, ధర్మం, జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడితో సంబంధం ఉన్న అన్ని లక్షణాలు ఈ జెండాలో కనిపిస్తాయి. 'ఓం' చిహ్నంతో చెక్కబడిన జెండాను ఆలయ 'శిఖర్' పైన ఉంచారు.

# సిరిగారిపల్లికి ఆర్టీసి బస్సు

## దీర్ఘ కాలిక కోరికను నెరవేర్చిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**ముదిగుబ్బ, నవంబర్ 25 :**

సిరిగారిపల్లి గ్రామ ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న ప్రజా రవాణా సౌకర్యం నేడు సాకారమైంది. కదిరి,సిరిగారిపల్లి మధ్య బస్సు సర్వీసును మంగళవారం ఉదయం అధికారికంగా ప్రారంభించారు. రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు ఇది ఎంతో ఆనందాన్ని కలిగించింది.కొద్ది రోజుల క్రితం రాకపోకల సమస్యలను సిరిగారిపల్లి గ్రామ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి తెలియజేయగా, మంత్రి వెంటనే స్పందించి కదిరి ఆర్టీసీ డిపో అధికారులతో చర్చించి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఆయన చురుకైన చర్యల ఫలితంగా మంగళవారం నుంచి ఈ కీలక బస్సు సర్వీసు ప్రారంభమైంది.ఈ బస్సు సర్వీసు మొదలవడం వల్ల, విద్యార్థులకు విద్యాసంస్థలకు వెళ్లడం సులభం, ఉద్యోగులకు ప్రతిరోజూ ప్రయాణంలో ఉపశమనం, వృద్ధులకు, మహిళలకు రాకపోకలలో భద్రత, సౌలభ్యం, గ్రామ అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయి



అవుతుందని స్థానికులు తెలిపారు.బస్సు మొదటిసారి ఊరిలోకి రాగానే గ్రామ ప్రజలు ఆనందంతో బస్సు డ్రైవర్, కండక్టర్‌లకు శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. గ్రామ ప్రజల దీర్ఘకాల కలను నెరవేర్చినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ఈ కార్యక్రమంలో హాజరైన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# బెంగాల్‌ను టచ్ చేస్తే అగ్నిగుండమే

## బీహార్ ప్రయోగాలు మా వద్ద పనిచేయవు..

## సర్ ప్రక్రియపై కేంద్రానికి మమత హెచ్చరికలు



**కోల్‌కత్తా, నవంబర్ 25 :**

బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ఫలితంగానే ఎన్డీయే విజయం సాధించిందని, బీజేపీ 'గేమ్'ను అర్థం చేసుకోవడంలో విపక్షాలు విఫలమయ్యాయని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. ఎన్నికల కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు వ్యతిరేకంగా బనగావ్ లో మంగళవారంనాడు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బెంగాల్‌లో బీజేపీ గేమ్‌లు చెల్లవని అన్నారు. 'బిహార్‌లో ఎన్నికలు జరిగాయి. పాపం..అక్కడి ప్రతిపక్ష నాయకులు బీజేపీ గేమ్‌ను గ్రహించలేకపోయారు. కానీ మాకు వాళ్ల గేమ్‌లు ఏమిటో బాగా తెలుసు. వాళ్ల ఆటలు బెంగాల్‌లో ఎంతమాత్రం సాగవు. బెంగాల్‌ను టచ్ చేయాలని చూస్తే మేము యావద్దేశాన్ని కుదిపేస్తాం' అని సీఎం తీవ్ర స్వరంతో అన్నారు. ఎస్ఐఆర్ పక్రియతో బంగ్లాదేశీ హిందువులకు సమస్యలు సృష్టించాలని అనుకుంటున్నారని, ఎస్ఐఆర్ కారణంగా 35 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లను సృష్టించేందుకు కృత్రిమ మేధస్సును వాడుతున్నారని, ఇది బీజేపీ ప్లాన్ అని ఆరోపించారు. ఎస్ఐఆర్ పక్రియను ఇంత హడావిడిగా చేపట్టడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. హడావిడి వ్యవహారంతో ఓటర్ల జాబితా నుంచి ప్రజలను తప్పించాలని చూస్తే బీజేపీని విడిచిపెట్టేది లేదని అన్నారు. ఇప్పటి ఓటర్ల జాబితాతోనే 2024లో ప్రధాని ఓట్లు సంపాదించారని, ఇప్పుడు అదే ఓటర్లను తప్పిస్తే.. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా తప్పించాలని అన్నారు. తాను ఇక్కడ ఉన్నంత వరకూ ప్రజలను ఓటర్ల జాబితా నుంచి ఎవరూ తప్పించలేరని స్పష్టం చేశారు. దేశంలో చొరబాటుదార్ల ప్రవేశంపై మమతా బెనర్జీ మాట్లాడుతూ, ఈ విషయంపై తనను ప్రశ్నించాల్సిన పనే లేదని, కేంద్ర ఏజెన్సీలే సరిహద్దులను నిర్వహిస్తున్నాయని అన్నారు. రైల్లు, విమానాలు, సరిహద్దుల భద్రత సెంట్రల్ ఏజెన్సీలే చూసుకుంటాయని, పాస్‌పోర్టులు, కస్టమ్స్, ఎక్సైజ్ జాగ్రత్తలు తీసుకునేది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు.

# ఉద్యాన పంటలను ప్రోత్సహిద్దాం



(మొదటి పేజి (తరువాయి)

ప్రాసెసింగ్ యూనిట్ల పైన చంద్రబాబు చర్చించారు. విస్తృత చర్చ తర్వాత రాయలసీమలో రైతుల ఆదాయాన్ని ఉద్యాన పంటల ద్వారా పెంచే ప్రణాళిక అమలుపైన మంత్రులు, అధికారులకు చంద్రబాబు కీలక సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో 92 క్లస్టర్ల ద్వారా ఉద్యాన సాగును ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం కార్యాచరణ చేయాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు లబ్ధి చేకూర్చేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఉద్యాన రైతుల కోసం మెరుగైన నీటి సౌకర్యాలు కల్పించాలని, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రవాణా సదుపాయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీరాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా ఉద్యాన రైతుల ఆదాయాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు.అధిక డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని పంటలను పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలని చంద్రబాబు అధికారులకు, మంత్రులకు సూచించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు సంక్షేమం పైన పెద్ద ఎత్తున దృష్టి సారిస్తున్న చంద్రబాబు అన్నదాత సుఖీభవ, రైతు బీమా వంటి అనేక పథకాలను అందిస్తూ రైతాంగానికి లబ్ధి చేకూరుస్తున్నారు. ఇక ఈ క్రమంలోనే రాయలసీమ రైతాంగానికి కూడా మేలు చేకూర్చడానికి చంద్రబాబు పక్కా ప్రణాళికతో ఆదాయ వృద్ధి జరిగేలా ప్లాన్ చెయ్యాలని సూచించారు..

# శాంతినే కోరుకుంటాం




(మొదటి పేజి (తరువాయి)

ేస్తున్నందుకు భారత ప్రభుత్వం గర్విస్తోంది. గురు సాంప్రదాయాన్ని ఇదే విధంగా కొనసాగించాలని అభిలషిస్తున్నాం' అని మోదీ అన్నారు. మొఘలుల హయాంలో తేగ్ బహదూర్ ఎంతో సాహసం చూపించారని, కశ్మీరీ హిందువులను ఇస్లాంలోకి బలవంతంగా మతమార్పిడి చేస్తుంటే దానిని వ్యతిరేకించి, వారికి అండగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన జీవితం, త్యాగం, క్యారెక్టర్ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఔరంగజేబు పాలనలో కూడా తేగ్ బహదూర్ తన సిద్ధాంతాల విషయంలో ఎలాంటి రాజీ పడలేదని, మత పరిరక్షణకు తన తలను కూడా సమర్పించారని అన్నారు. కాగా, కురుక్షేత్ర పర్యటనలో భాగంగా శ్రీకృష్ణ భగవానుడు మహాభారత యుద్ధంలో వాడిన పవిత్ర శంఖం పాంచజన్యం గుర్తుగా నిర్మించిన 'పాంచజన్య మెమోరియల్'ను ప్రధాని ప్రారంభించారు. హర్యానా ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనీ కూడా ప్రధాని వెంట పాల్గొన్నారు.

# లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు

## రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**అమరావతి, నవంబర్ 25 :**

లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం కృషి మొదలు పెట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు సిఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ-లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. మొత్తంగా ఐదు రంగాలను ఈ కార్పొరేషన్ అనుసంధానించనుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులను అనుసంధానిస్తూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడంపై ఈ ఏపీ-లింక్ దృష్టి పెట్టబోతోంది. రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషనుకు ఒక ఎండీతో పాటు, వివిధ అనుబంధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు సేవలిందిస్తారు. అలాగే సలహా కమిటీని, క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను అమలు చేయడానికి జిల్లా స్థాయి సెల్స్ ఏర్పాటు చేయనున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హోల్డింగ్ కంపెనీ తరహాలో ఏపీ-లింక్ వ్యవహరించనుంది. ఏపీ లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని, అలాగే క్షేత్ర స్థాయిలో వివిధ రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ అందించే విషయంలో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# పోలీస్ కస్టడీకి జోగి రమేష్

## నేటినుంచి నాలుగురోజుల విచారణ



**అమరావతి, నవంబర్ 25 :**

నకిలీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేష్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కోర్టు అనుమతితో ఆయనను విచారించనున్నారు. ఈ మేరకు నేటి నుంచి 4 రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఎక్సైజ్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసులో జోగి రమేష్‌ను పోలీసులు ప్రశ్నించనున్నారు. ఈ కేసులో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావు, ఏ2గా ఉన్న అద్దేపల్లి జగన్‌మోహన్ రావు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే మొదటి నుంచి ఈ వ్యవహారం వెనుక జోగి రమేష్ ఉన్నారని, ఆయన సమక్షంలో లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై అధికారులు ఇప్పటికే అద్దేపల్లి బ్రదర్స్‌ను రెండు సార్లు విచారించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఈ స్కామ్‌లో జోగి రమేష్ పాత్రపై జనార్దన్ రావు, జగన్‌మోహన్ రావు ఇచ్చిన వాంగ్మూలాలను రికార్డ్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో జోగి రమేష్‌ను 10 రోజుల పాటు కస్టడీ కోరుతూ ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన న్యాయస్థానం 4 రోజుల పాటు విచారించేందుకు అనుమతి ఇచ్చింది. జోగి రమేష్ సూచనల మేరకే తాము నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్దన్ రావు పోలీసుల ముందు అంగీకరించిన విషయం తెలిసిందే.

# అండగా వుంటా

(మొదటి పేజి (తరువాయి)

ఎలాంటి మేలు ఒకటి కూడా జరగలేదని వచ్చిన వారంతా తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అన్ని వర్గాలకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన వైఎస్ జగన్, వారి పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.

**గోడు వెల్లబోసుకున్న రైతులు**

వరుస తుపాన్లు, వర్షాలతో తాము అల్లాడిపోతున్నా చంద్రబాబు ప్రభుత్వం నుంచి కనీస సాయం కూడా అందడం లేదని ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో తామంతా భరోసాగా బ్రతికామని, కానీ ఇప్పుడు వ్యవసాయం అంటేనే అన్నదాతలు భయపడే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వంపై రైతుల తరుపున పోరాడతామని.. వారికి అండగా ఉంటామని జగన్ భరోసానిచ్చారు.

**మేం సీట్లు కోల్పోయాం: వైద్య విద్యార్థులు**

చంద్రబాబు సర్కార్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పలువురు వైద్యవిద్యార్థులు వైఎసీగను కలిసి వాపోయారు. పులివెందుల, పాడేరుతో మరో వంద సీట్లు వచ్చేవని.. అయితే కూటమి సర్కార్ నిర్ణయంతో సీట్లు కోల్పోయామని జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఒక్క మార్కుతో సీటు కోల్పోయానని చరణ్ అనే విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో కేంద్రం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని జగన్ భరోసా ఇచ్చారు.

# వైకుంఠ ఏకాదశి దర్శనాలు

(మొదటి పేజి (తరువాయి)

30 నుంచి జనవరి 8 వరకు తిరుపతిలో సర్వదర్శన టోకెన్ల జారీని నిలిపివేస్తున్నట్లు తెలిపింది. మొదటి మూడు రోజుల వైకుంఠ ద్వారా దర్శనాలకు నవంబర్ 27న ఉదయం 10 గంటల నుండి డిసెంబర్ 1న సాయంత్రం 5 గంటల వరకు తితిదే వెబ్‌సైట్ , తితిదే యాప్, వాట్సాప్‌లో ఏపీ గవర్నమెంట్ బాట్‌లో తితిదే ఆలయాల విభాగంలో ఎలక్ట్రానిక్ డిప్‌కు వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఎలక్ట్రానిక్ డిప్ వివరాలు వెల్లడిస్తారు.

# నక్కకు పిడుదుల దెబ్బ

## సొమ్మసిల్లి పడటంతో కాపాడిన విలేఖరి

## చికిత్సలు అందజేసిన పశు వైద్యాధికారులు



**ముదిగుబ్బ, నవంబర్ 25 :**

ఎవరికైనా అకస్మాత్తుగా ఏదైనా మంచి జరిగినా, అదృష్టం కలసివచ్చినా ఈరోజు నక్క తోక తొక్కావ్ అని సరదాగా అంటుంటారు.అయితే రక్త హీనతతో బలహీనంగా పడిపోయిన నక్క ఎవరితోక తొక్కిందోగానీ విలేఖరి కంటపడి ప్రాణాలతో బైటపడింది..మంగళవారం ముదిగుబ్బలోని చెరువు వద్ద ఓ నక్క నీళ్లు తాగడానికి వెళ్లి అక్కడే సొమ్మసిల్లి పడిపోయింది.అటుగా వెళ్తున్న సీనియర్ పాత్రికేయులు వెంకటనాయుడు గమనించి అక్కడికి వెళ్లడంతో ఆ నక్క శరీరమంతా పిడుదులు అంటుకుని వున్నాయి. ఆపిడుదులు బాగా రక్తం పీల్చుకోవడం తో ఏమోగానీ ఆనక్క బలహీనపడి సొమ్ముసిల్లింది. వెంటనే వెంకట నాయుడు నక్కను దగ్గరికి తీసుకుని శరీరంలోని పిడుదలన్నీ తొలగించి వైద్య చికిత్సల కోసం ముదిగుబ్బ పశువుల ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందజేశారు. నక్కపరిస్థితిని పరీక్షించిన వైద్యుడు నక్క రక్త హీనతకు గురైందని చికిత్సలు అందజేశారు. పశువైద్యులు నక్కను తమ వద్దే వుంచుకుని వైద్యచికిత్సలు అందజేసి అటవీశాఖ అధికారులకు అప్పజెప్తామని తెలిపారని వెంకటనాయుడు తెలిపారు. దీంతో దీనావస్థలో వున్న నక్కకు కాస్త ఉపశమనం లభించినట్టయ్యింది. పాత్రికేయుడు వెంకటనాయుడును పశువైద్యులు, గ్రామస్తులు అభినందించారు

# ఢిల్లీ కాలుష్యంపై కేంద్రం సీరియస్

**న్యూఢిల్లీ, నవంబర్ 25 :**

దేశ రాజధానిలో కాలుష్య తీవ్రత దృష్ట్యా ప్రధానమంత్రి కార్యాలయం రంగంలోకి దిగింది. నగరంలో కాలుష్యానికి కారణమయ్యే వాహనాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించింది. ఇదే సమయంలో విద్యుత్ వాహనాలను విస్తృతపరిచే చర్యలు ముమ్మరం చేయాలని సూచించినట్లు తెలిసింది. దిల్లీలో వాయునాణ్యత మరింత క్షీణిస్తోన్న వేళ ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దిల్లీలో ఇంకా 37శాతం పాత వాహనాలు ఉన్న విషయాన్ని ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఈవీ వాహనాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, ఇందుకు సంబంధించి సబ్సిడీలతోపాటు ఛార్జింగ్ స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పెట్రోల్, డీజిల్ వాహనాలను గణనీయంగా తగ్గించాలని ఆదేశించినట్లు సమాచారం.

# ఐబొమ్మ రవినీ మేమే పట్టుకున్నాం

## అతని భార్య ప్రమేయం లేదు

**హైదరాబాద్, నవంబర్ 25 :**

ఐబొమ్మ రవి కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. కీలక సమాచారాన్ని రాబడుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఐబొమ్మ రవి కేసుపై సీసీఎస్ అడిషినల్ సీపీ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవికి బెట్టింగ్, గేమింగ్ యాప్స్ ద్వారా డబ్బులు వచ్చేవని అన్నారు. యాడ్ బుల్ కంపెనీ రవికి చెందినదేనని తెలిపారు. యాడ్స్ ద్వారా వచ్చిన డబ్బుల్ని యాడ్ బుల్ కంపెనీకి మళ్లించారని చెప్పారు. ఇమంది రవి ఇప్పటి వరకు 20 కోట్ల రూపాయల వరకు సంపాదించాడని వెల్లడించారు. . 'ఐబొమ్మ, బప్పం సైట్లను రవి స్నేహితుడు నిఖిల్ డిజైన్ చేశాడు. ఐబొమ్మ రవి ఓవర్ కాన్ఫిడెన్స్‌తోనే దొరికాడు. రవి భార్య మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మరికొన్ని పైరసీ వెబ్‌సైట్లు నడుస్తూనే ఉన్నాయి. మూవీరూల్జ్, తమిళ్‌ఎంవీ లాంటి పైరసీ సైట్లు ఇంకా నడుస్తున్నాయి. పైరసీ సైట్ల నిర్వాహకులను పట్టుకునే పనిలోనే ఉన్నాం. ఐబొమ్మ పాపులర్ అయ్యాక.. దానిపేరును చాలామంది వాడుకుంటున్నారు. సినిమా సమీక్షలకు కూడా ఐబొమ్మ సైట్ పేరు వాడుకుంటున్నారు. భవిష్యత్‌లో వెబ్-3 టెక్నాలజీ కూడా రాబోతుంది. వెబ్-3 టెక్నాలజీతో పైరసీ చేస్తే పట్టుకోవడం కష్టం' అని అన్నారు. కాగా, నిన్న(సోమవారం) సాయంత్రంతో ఐబొమ్మ రవి కస్టడీ ముగిసింది. చివరి రోజు కస్టడీలో అధికారులు 3 గంటల పాటు అతడ్ని విచారించారు. విచారణలో రవి నుంచి పోలీసులు ఎలాంటి సమాధానాలు రాబట్టలేకపోయారని తెలుస్తోంది.




సర్వేయర్‌తో వాగ్వివాదానికి దిగిన రైతులు

## సర్వేయర్‌తో రైతుల వాగ్వాదం

**గుత్తి, నవంబర్ 25:**
గుత్తి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సర్వేయర్‌తో వివిధ గ్రామాలకు చెందిన రైతులు వాగ్విదానికి దిగారు. తమకు సంబంధించిన భూమి వివరాలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించడం లేదని గుత్తి మండలం నేమతాబాద్ గ్రామానికి చెందిన రైతులతోపాటు గుత్తి ఆర్ఎస్ కు చెందిన పలువురు రైతులు ఆందోళనకు దిగారు. రెవెన్యూ అధికారులు తమతో పొలాలను కొలవడానికి చలానా చెల్లించి రావాల్సిందిగా గతంలో చెప్పారని వారు చెప్పిన ప్రకారమే తాము గత మూడు నెలల క్రితం చలనాలు కట్టామని అప్పటినుండి తమ పొలాలను కొలిచి హద్దులు ఏర్పాటు చేస్తామని రోజు తమను కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటున్నారని దీంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. రెవిన్యూ అధికారులు మరియు సర్వే సిబ్బంది తమ పొలాలకు సంబంధించిన సరిహద్దు సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల కాదు తాము నెలల తరబడి పనులు మానుకొని కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని పక్కనున్న రైతులతో ఘర్షణలు పడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వేయర్ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పై రైతులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో అధికారులు రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో కార్యాలయంలో కొద్దిసేపు గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి. మాకు వీలైతే వస్తాం మీరు ఏం చేసుకుంటారో చేసుకోకుండా అంటూ సర్వే రైతులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు చేతనైతే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోవాలని ఆయన రైతుల పట్ల తెలుసుగా ప్రవర్తించడంపై రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దీంతో కార్యాలయంలో కొద్దిసేపు గందరగోల పరిస్థితులు ఏర్పడ్డాయి అక్కడే ఉన్న ప్రజలు కార్యాలయ సిబ్బంది చెప్పి అక్కడ నుంచి పంపించి వేశారు.

## నేటి నుంచి పాత ఆసుపత్రి భవనంలో తహసిల్దార్ కార్యాలయం నిర్వహణ

**తహసిల్దార్ అనిల్ కుమార్..**



**బెళుగుప్ప నవంబర్ 25:**
నేటి నుంచి పాత ఆసుపత్రి భవనంలో మండల తహసిల్దార్ కార్యాలయ నిర్వహణ జరుగునట్లు మండల తహసిల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులతో నూతనంగా పాత ఆసుపత్రి భవనాన్ని రూపొందించి,నేడు బుధవారం 10 గంటలకు తహసిల్దార్ కార్యాలయ నిర్వహణ ప్రారంభ పూజ జరుగుతుందని కావున ఈ పూజా కార్యక్రమాల్లో నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

## గుత్తిని కమ్మేసిన పొగ మంచు..

**ఇబ్బందులు పడ్డ వాహన చోదకులు..**

**గుత్తి, నవంబర్ 25:**
గుత్తిలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం పొగమంచు కప్పేసింది. దీంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మంగళవారం తెల్లవారుజామున 5:00 నుండి 6:30 గంటల సమయం వరకు గుత్తి మరియు గుత్తి ఆర్ఎస్ పత్తికొండ రోడ్డు తాడిపత్రి రోడ్డు అనంతపురం రోడ్డు తో పాటు వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మంచు కురిసి ఎదురుగా వస్తున్న వాహనాలు ఏవి కనిపించనంతగా వాతావరణం ఏర్పడింది. దీంతో ఆయా మార్గంలోని ప్రజలు వాహన చోదకులు ఎప్పుడు ఏ ప్రమాదానికి గురి కావాల్సి వస్తుందని తీవ్ర ఆందోళనకు గురయ్యారు అందులో భాగంగానే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గల పర్యాటక ప్రాంతాలను తలపించే విధంగా ఈ ప్రాంతంలోనూ ఉదయం మంచు కురవడం తో ఆ సమయంలో ఏర్పడ్డ వాతావరణం ప్రకృతిని ఆస్వాదిస్తూ పలువురు ప్రకృతి ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారు గంటన్నర పాటు కురిసిన మంచి దుప్పటికి పలువురు హర్షం వ్యక్తం చేస్తుండగా పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి తో పాటు వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మంచి కురిసి మంచు దుప్పటి కప్పేసినట్లు వాతావరణ ఏర్పడడం పట్ల పలువురు హర్షాతి రేఖాలు వ్యక్తం చేస్తున్నారు



గుత్తి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం మంచి కురుస్తున్న సందర్భంగా మారిపోయిన వాతావరణ పరిస్థితులు

## బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో 6న ఉచిత మెగా వైద్య శిబిరం

**అనంతపురం రూరల్, నవంబర్ 25:**
అనంతపురం నగరం ఆదర్శనగర్‌లోని గంగపుత్ర కమ్యూనిటీ హాల్‌లో బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 6వ తేదీ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. సవేరా హాస్పిటల్ యాజమాన్యం, ఆలంబన స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాలను సంఘం జిల్లా ఆఫీసులో నాయకులు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం అందని ద్రాక్ష పండు అయిన నేటి తరుణంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాధుల నిర్ధారణ చేసుకొని, తగిన చికిత్స పొంది ఆరోగ్యావంతులుగా జీవించాలన్నారు. గుండె నొప్పి, ఛాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్లు తిరగటం, కళ్లు సరిగా కనపడకపోవడం, గుండెలో మంట, ఛాతిలో బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం, కాళ్లు వాపులు రావడం, చెమటలు పట్టడం, మహిళల గైనిక్ సమస్యలకు సంబంధించి డాక్టర్లు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ, గౌరవాధ్యక్షులు బాలసుబ్రమణ్యం, ఆలంబన స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ మేకా జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, ఉపాధ్యక్షులు గంగప్ప, ట్రెజరర్ నాగేంద్ర, పాపన్న, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి కే.శ్రీనివాసులు, సిండికేట్‌నగర్ శంకర్, జయశంకర్, వెంకీ, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బెస్త సేవా సంఘం నాయకులు

# గుత్తి మున్సిపాలిటీలో పరిపాలన అస్తవ్యస్తం

**పేరుకుపోతున్న సమస్యలు..**
**సమస్యల పరిష్కారంలో జాప్యంపై తీవ్ర విమర్శలు..**
**అధికారులు సిబ్బంది ఎవరికి వారే..**

**గుత్తి, నవంబర్ 25:**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది మధ్య సమన్వయం లోపించి ఎవరికి వారుగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గుత్తి మున్సిపాలిటీ పరిధిలో అధికారంలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు 24 మంది సభ్యులు ఉండగా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఒకరు మాత్రమే కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. అయితే మున్సిపాలిటీలో ఏ ఒక్క పని జరగాలన్నా అధికార పార్టీకి సంబంధించిన అధినేతల కనుసనల్లో జరుగుతున్నడంపై మున్సిపాలిటీలో అధికార పీఠం మీద ఉన్న కూర్చున్న మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ వార్డు కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత వివిధ ప్రాంతాల నుండి బదిలీలపై వచ్చిన అధికారులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకవర్గాన్ని పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తమ పరిపాలనలో మున్సిపాలిటీలు అవుతాము అధికారంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారులు ఎవరూ తమను పట్టించుకోవడంలేదని వైఎస్ఆర్ సీపీకి చెందిన పలువురు కౌన్సిలర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెజారిటీ సభ్యుల బలమునప్పటికీ ప్రభుత్వం మద్దతు లేకపోవడంతో తమ ఈ మున్సిపాలిటీలో ఏమి చేసుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో 24 వార్డులకు సంబంధించిన కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి మద్దతుదారుల కావడం వారు తమ ప్రాంతంలో ఏ చిన్న పని చేసుకోవాలన్న ప్రస్తుతం అధికార పార్టీ మద్దతు ఇక్కడికి వచ్చిన పలువురు అధికారులు తమ మాట వినడం లేదని మున్సిపాలిటీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం లోపించడం కారణంగా ఈ ప్రాంతంలో ప్రగతి పనులు పడకేయడంతో పాటు కనీసం పారిశుధ్యం పనులు, విద్యుత్ సరఫరా ,రోడ్ల నిర్వహణ పనులు కూడా సక్రమంగా జరగడం లేదన్నది బహిరంగ రహస్యం. మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ వద్ద నుండి గుత్తి ఆర్ఎస్ కు వెళ్లే మార్గ%శీ%లో అనేక ప్రాంతాల్లో గతంలో అధికారులు ఏర్పాటు చేసిన బటర్ఫ్లై లైట్లు కు సంబంధించిన విద్యుత్ స్తంభాలు అనేక ప్రాంతాల్లో నేలకొరిగిపోయాయి. వాటిని మరమ్మత్తు చేసి కొత్త వాటితో ఏర్పాటు చేయడంలో పాలకవర్గ సభ్యులతో పాటు ప్రభుత్వ మద్దతుతో ఉన్న అధికారులు సైతం పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.
ఈ మార్గంలోని విద్యుత్ స్తంభాలకు సంబంధించి రెండు వైపులా బటర్ఫ్లై లైట్లు ఏర్పాటు చేసి ఉండగా ప్రతి స్తంభానికి కేవలం ఒకవైపు లైట్లు మాత్రమే వెలుగుతూ ఉండడం కేవలం యూటర్న్ తీసుకునే స్థలాల్లో మాత్రమే విద్యుత్ స్తంభాలకు బటర్ఫ్లై లైట్లు వెలుగుతున్నాయి తప్ప మిగిలిన అన్ని స్తంభాలకు ఒకవైపు మాత్రమే లైట్లు వెలుగుతుండడంతో ఈ ప్రాంతంలో వెళ్తున్న వాహన



ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేసిన రోడ్లు

చోదకులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురి అవుతున్నారు. అదే క్రమంలోనే ఈ మార్గంలో అనేక చోట్ల రోడ్లు గుంతలు ఏర్పడ్డాయి వాటిని మరమ్మతు చేస్తామని ఆర్ అండ్ బి అధికారులు గత వారం రోజులు క్రితం వివిధ ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మతుల కింద గుంతలను తవ్వి వాటి స్థలంలో సిమెంటు కంకర కలిపి వాటిని పూడ్చి వదిలిపెట్టారు. ఆ గుంతలపై సరిగా క్యూరింగ్ చేయకపోవడంతో పాటు అక్కడ నిల్వ ఉన్న చిన్న కంకరణ సైతం పక్కకు తప్పించకపోవడంతో అనేకమంది కంకర రాళ్లపై తమ వాహనాలపై వెళ్తూ అదుపుతప్పి కింద పడి ప్రమాదాలకు గురైన సందర్భాలు అనేకం. వాటిని సకాలంలో పూడ్చివేయాల్సిందిగా సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకురావడంలోనూ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ప్రభుత్వ అధికారులు సైతం నిర్లక్ష్యం భావిస్తులపై ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక పట్టణంలోని ప్రధాన రోడ్లు రోడ్డు పక్కన గల డ్రైనేజీలను మినహా పట్టణంలోని మారుమూల ప్రాంతాల్లో గల డ్రైనేజీలను శుభ్రం చేయడంలో మున్సిపల్ అధికారులు కనీస బాధ్యతగా వ్యవహరించడం లేదని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి డ్రైనేజీల్లో చెత్తాచెదారం



గతంలో అధికారులు ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం పక్కకు ఒరగడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన దృశ్యం



ప్రధాన రోడ్డుపై గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో తొలగించిన దృశ్యం

తొలగించకపోవడం వల్ల చీర దుర్గం తల్లితో ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తున్నాయని పట్టణానికి చెందిన వివిధ ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది తాగునీటి



గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీ సమీపంలో పేరుకుపోయిన చెత్త



నెలల తరబడి చెత్త తొలగించకపోవడంతో నిండిన పెద్ద డ్రైనేజీ

కొళాయిలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చాల్సిన మున్సిపల్ అధికారులు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో గల నీటి కొళాయిలను తొలగించటం స్పాట్ డెలివరీ ట్యాంకుల నిర్వహణలోనూ కనీస బాధ్యతగా వ్యవహరించడం లేదని నిర్వివాదంశం. ఏది ఏమైనాప్పటికీ మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా అధికారులు ప్రజాప్రతినిధులు సిబ్బంది మధ్య సమన్వయం లోపించడం కారణంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగకపోగా ప్రజల కనీసం తీరటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై తమ వార్డుల్లోని ప్రజాప్రతిని దృష్టికి తీసుకెళ్తుండగా వారు తమ మాట మున్సిపాలిటీలో చెల్లుబాటు కావటం లేదని అధికారులు ఎవరు తమరు పట్టించుకోవడంలేదని ప్రజలకు ముఖాన తెగేసి చెబుతున్నారు. నేరుగా ప్రజలే వెళ్లి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తుండగా వారు పరిష్కరిస్తామని చెప్పి పంపిస్తున్నారు తప్ప కనీసం క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదన్నది వాస్తవం.
అయితే మున్సిపాలిటీ పరిధిలోని కొందరు అధికారులు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ ఉదయమే కార్యాలయంలో తంబు వేసి అధికారులను ప్రసన్నం చేసుకొని బయట బలాదూర్ తిరుగుతూ ఇష్టంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. క్రింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజల నుండి అక్రమవసూలకు పాల్పడి ఆయా విభాగాల పరిధిలోని అధికారులకు పెద్ద మొత్తంలో సొమ్ము అప్పచెబుతున్నాడంతో వారు ఏం చేసినా మిన్న కుండటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి మున్సిపాలిటీ పరిధిలో ఉండకుండా సమన్వయ లోపం ప్రజల పాలిట శాపంగా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం స్థానిక అధికారులు సిబ్బంది మధ్య లోపించిన సమన్వయం కారణంగా కార్యాలయంలో ఎవరికి వారుగా వ్యవహరిస్తూ ప్రజల పట్ల ప్రజల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారం పట్ల బాధ్యతగా వ్యవహరించకపోతే ఆందోళనకు దిగాల్సి వస్తుందని పలువురు ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు

## ఘనంగా గ్యార్మి పండుగ

**తాడిపత్రి, నవంబర్ 25:**
స్థానిక బండా మజీద్ వద్ద నున్న గౌసుల్ వర జెండా కట్ట వద్ద మంగళవారం గ్యార్మి పండుగను భక్తి శ్రద్ధలతో పాతేహాలు చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్యార్మి పండుగను పురస్కరించుకొని జెండా కట్ట వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాషా, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



గ్యార్మీ సందర్భంగా అన్నదానం చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్ బాషా

## పంచ సూత్రాలపై రైతులకు అవగాహన

**టిడిపి మండల కన్వీనర్ వన్నారెడ్డి ..**



**కనేకల్,నవంబర్ 25:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతన్న మీకోసం కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ వన్నారెడ్డి పిలుపునిచ్చారు . ఈనెల 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు పంచ సూత్రాల అమలుపై రైతులకు అధికారులు టిడిపి కార్యకర్తలు అవగాహన కల్పించి కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. పంచ సూత్రాలు కార్యక్రమాల్లో భాగంగా వ్యవసాయంతో రైతుకు గిట్టుబాటు ధర, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం, పండించిన పంటకు మరింత విలువ జోడించే ల చర్యలు, వ్యవసాయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్, రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గడం వంటి పంచ సూత్రాల అమలుపై రైతులకు అవగాహన కల్పించి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**యశస్వి భారతి క్రమశిక్షణ, పట్టుదల, ధైర్యం**

# బాలబాలికలందరికీ ప్రేరణ కావాలి

**వంద ట్యూబ్ లైట్లు బద్దలు..**
**నాలుగు రికార్డులు కైవసం..**
**చిన్నారికి జిల్లా కలెక్టర్ ఆనంద్ అభినందనలు..**

**తాడిపత్రి, నవంబర్ 25:**
యశస్వి భారతి క్రమశిక్షణ, పట్టుదల, ధైర్యం, భారత బాలలందరికీ ప్రేరణ కావాలని, కలలు కనండి, కష్టపడండి విజయమే మీ పేరును ప్రపంచం ముందుకు తీసుకొస్తుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు.
అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ యశస్వి భారతికి అభినందనలు తెలుపుతూ, అయాన్ తైక్వాండో అకాడమీకి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని మంచి రికార్డులు నెలకొల్పి మన జిల్లాకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరు



చిన్నారి యశస్వి భారతిని అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్



చిన్నారి యశస్వి భారతి సాధించిన వరల్డ్ రికార్డ్‌లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్

తేవాలన్నారు. క్రీడాకారిణి యశస్వి భారతికి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో ఒలింపిక్స్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే విధంగా శిక్షణ పొందాలని, ఇంకా రికార్డులు నెలకొల్పి, ప్రత్యేక గుర్తింపు పొందాలని కలెక్టర్ ఆనంద్ ఆశీస్సులు అందించారు.అయాన్ తైక్వాండో అకాడమీ కోచ్ మాస్టర్ తైక్వాండో సాయి మాట్లాడుతూ చిన్నారి యశస్వి భారతీ కేవలం 6.9 సెకన్లలో తలతో వరుసగా 100 ట్యూబ్ లైట్లు పగులకొట్టి ప్రపంచ రికార్డును సృష్టించిందన్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, సూపర్ కిడ్స్ రికార్డ్స్, నోబెల్ వరల్డ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చిన్నారి యశస్వి భారతి రికార్డును అధికారికంగా గుర్తించిన సంస్థలని తెలిపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ లక్షల వ్యూస్‌తో దూసుకుపోతోందని, దేశవ్యాప్తంగా చిన్నారి యశస్వి భారతికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. ఈ విజయం వెనుక ప్రెసిడెంట్ %ం% రికార్డు మెంటర్ శివయ్య , తల్లితండ్రులు పద్మజ, రంగనాథ్ ల కృషి మరువలేమన్నారు. ఈసందర్భంగా తాడిపత్రి ప్రజలు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ చింతలవెంకటరమణ స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాలు

**తాడిపత్రి నవంబర్ 25:**
స్థానిక శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాలులో భాగంగా 2వ రోజున మంగళవారం స్వామి వారికి తిరుమంజన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం చరుస్థానార్చన, హోమం, పూర్ణాహుతి గావించారు. అత్యంత భక్తిశ్రద్ధ నడుమ శ్రీ చింతల వెంకటరమణ స్వామి వారికి, శ్రీ అనంతవల్లి అమ్మవార్లకు విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు.




హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పట్ల హర్షం

**రాష్ట్ర వక్కలిగ సాధికార కన్వీనర్ వివిం పాండురంగప్ప**

**రొళ్ల, నవంబర్ 25 :** మడకశిర నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ మంజూరు చేయడం ఆనందదాయకమని రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వివిం పాండురంగప్ప తెలిపారు. మడకశిర నియోజకవర్గానికి పెనుకొండ రెవిన్యూ డివిజన్ దూరంగా ఉండడం తో వివిధ రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి రెవిన్యూ డివిజన్ పెనుకొండ కు వెళ్లాడానికి రైతులు చాలా ఇబ్బందులు పడేవారని రైతులు సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్యమంత్రి చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్,రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి మడకశిర కు రెవిన్యూ డివిజన్ ను ప్రకటించారని తెలిపారు.



రెవిన్యూ డివిజన్ ను మంజూరు చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబుకి రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ కి మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి మడకశిర నియోజకవర్గం రొళ్ళ మండల తెలుగుదేశం పార్టీ తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసారు.

## నేడు కాకి,రంగనపల్లి గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం

**మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న ..**

**రొళ్ల, నవంబర్ 25 :** మండలంలోని నేడు కాకి పంచాయతీ తోపాటు దొడ్డేరి పంచాయతీ లోని రంగనపల్లి గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తునట్లు మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిఆదేశాల మేరకు బుధవారం ఉదయం 11 గంటలకు అన్నదాత సుఖీభవ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని కాకి పంచాయితి కాకి, దొడ్డేరి పంచాయితి రంగనపల్లి గ్రామం లో నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని నాయకులు కార్యకర్తలు ఆ గ్రామ పంచాయతీకి సంబంధించిన నాయకులు. కార్యకర్తలు యూనిట్ కన్వీనర్ బూతు కన్వీనర్ క్లస్టర్ కో క్లస్టర్ మండలంలోని అనుబంధ సంఘ నాయకులు బిజెపి జనసేన నాయకులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు



## మౌనగిరి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పరిటాల కుటుంబం

**రాప్తాడు, నవంబర్ 25:** రాప్తాడు మండలం హంపాపురం సమీపంలో దక్షిణ భారత దేశంలోనే ఎత్తయిన (39అడుగులు) ఏకశిలా విగ్రహం రూపంలో కొలువై ఉన్న శ్రీ మౌనగిరి హనుమత్ క్షేత్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఆలయంలో మంగళవారం రోజు 8వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ కు నిర్వాహకులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ తో కలసి స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అలాగే స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే సునీత ఇతర కుటుంబ సభ్యులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఏకశిలా ఆంజనేయ స్వామి విగ్రహం రాప్తాడు మండలంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.



శ్రీ సిద్దేశ్వర స్వామి హుండీ కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

## హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**అమరాపురం నవంబర్ 25** మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఈ.వో. నరసింహారాజు ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ సమక్షంలో మంగళవారం హుండీ లెక్కింపు చేశారు.. లెక్కింపులో రూ, 3,29,922 మొత్తం అయిందని కమిటీ చైర్మన్ కరే గౌడ ఈవో నరసింహారాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రైతులకు న్యాయం

**ఇంటింటా కరపత్రాలు పంపిణీ..**

**రొళ్ల, నవంబర్ 25 :** రైతులకు బాసటగా నిలిచే కూటమి ప్రభుత్వం తోనే రైతులకు న్యాయం జరుగుతుందని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మంగళవారం అవినకుంట, హులికుంట గ్రామాల్లో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా రైతు సేవా కేంద్రంలో వ్యవసాయధికారి వెంకటబ్రహ్మం తో కలిసి నాయుకులు సచివాలయ ఉద్యోగుల కరపత్రాలు పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి ఇచ్చిన లేఖను ఇస్తూ అదే విధంగా ఆ లేఖలో ఉన్న నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు సాగు వ్యవసాయంలో సాంకేతికత ఆహార శుద్ధి,ప్రభుత్వ మద్దతు-రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద



రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



రైతులకు కరపత్రాలు అందిస్తున్న నాయకులు

రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ.14 వేల చొప్పున అర్హత ఉన్న రైతు కుటుంబాలకు జమా చేసారని తెలియజేసి ప్రభుత్వం నుంచి రైతులు లబ్ది పొందుతున్న వివిధ రకాల పథకాలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు గురించి తెలియజేసారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం,మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప,తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఐసి డైరెక్టర్ రామకృష్ణ తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు,సింగల్ విండో డైరెక్టర్ భరత్, తెదేపా బీసీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు,వైస్ సర్పంచ్ ఎల్కేపల్లి రాజు,క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్,నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి,పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, నారాయణ,నాయకులు వద్రహట్టి నాగరాజు, హులికుంట నాగరాజు,కిట్టప్ప కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# పరిశుభ్రత పచ్చదనంపై శిక్షణ కార్యక్రమం

**అగళి, నవంబర్ 25 :** "స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు" గ్రామాల పరిశుభ్రత పచ్చదనంపై మూడు రోజుల శిక్షణ కారక్రమాన్ని ఎంపీడీవో జి.గంగాధర్ మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ప్రారంభించారు.ఈ శిక్షణయందు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్‌డిజిలు) స్థానిక స్థాయికి తీసుకువచ్చి, గ్రామాలు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలలో వాటిని అనుసంధానించే ప్రక్రియ



పాల్గొన్న పంచాయితీ సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యదర్శులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో జి గంగాధర్

2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి గ్రామ పంచాయతీల స్థాయిలో ప్రణాళికలు రూపొందించడం, అమలు చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యంఅని వివరించారు ఈ శిక్షణకు ఎంపీపీ రేణుకకామరాజు, అడ్మినిస్ట్రేషన్ అధికారి రాజేంద్రప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో పద్మ,ఆర్డబ్ల్యూ ఎస్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ బాబు,అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు,గ్రామ పంచాయతీ సర్పంచుల,ఉప సర్పంచులు హాజరయ్యారు

# పచ్చని, పరిశుభ్రమైన గ్రామాలే లక్ష్యంగా పనిచేయాలి

**ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, మొక్కల పెంపకంపై ప్రత్యేక శిక్షణ .. ఎంపీడీవో నరసింహనాయుడు ..**

**బత్తలపల్లి, నవంబర్ 25 :** గ్రామపంచాయతీలను స్వచ్ఛమైన, పచ్చని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పారిశుధ్య నిర్వహణ, మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.నరసింహ నాయుడు పంచాయతి అధికారులకు,ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆర్జిఎస్ఏ కార్యాచరణ ప్రణాళిక 2025 -26 స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు థీమ్ 5 లో భాగంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహా నాయుడు మాట్లాడుతూ ప్రజలు వినియోగించిన పొడి చెత్త,తడి చెత్త వేరుచేసి సేకరించి, తడి చెత్త నుండి ఎరువు తయారు చేయడం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్ కవర్లు, బాటిల్ వంటి వ్యర్థాలను సేకరించి వాటిని పర్యావరణానికి హాని కలవకుండా రోడ్ల నిర్మాణానికి వినియోగించడం పై దృష్టి పెట్టాలన్నారు.

ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటి పరిసరాలలో ఖాళీ స్థలాల్లో మొక్కలు విరివిగా నాటించి, వాటి సంరక్షణ బాధ్యతలను పంచాయతీ సర్పంచులు,



శిక్షణకు హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధుల గ్రూప్ ఫోటో

కార్యదర్శులు తప్పనిసరిగా శ్రద్ధ వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దంపెట్ల పంచాయతీ కార్యదర్శి కె భారతి, డి చెర్లోపల్లి కార్యదర్శి ఎస్ నారాయణస్వామి, అపరా చెరువు కార్యదర్శి బి అనిల్ కుమార్ లు టివోటీలుగా వ్యవహరించారు.ఈ శిక్షణ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటిరోజు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిష్టప్ప, ప్రజా ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గినా సామాన్యుడికి దక్కని ఊరట

**పాత ధరలకే నిత్యవసరాల అమ్మకాలు.. వ్యాపారుల దోపిడీపై ప్రజల ఆందోళన .. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు ..**

**బత్తలపల్లి, నవంబర్ 25:** కేంద్ర ప్రభుత్వం పలు నిత్యవసర సరుకులపై జీఎస్టీ ను తగ్గించినప్పటికీ, ఆ ప్రయోజనం క్షేత్రస్థాయిలో సామాన్య వినియోగదారులకు ఏమాత్రం చేరడం లేదు. మండలంలోని వ్యాపారులు జీఎస్టి తగ్గింపును బహిష్కరించినట్లు వ్యవహరిస్తూ, యదేచ్ఛంగా పాత అధిక ధరలకే నిత్యావసర వస్తువులను విక్రయిస్తూ వినియోగదారులను నిలువునా మోసం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం, జీఎస్టి తగ్గిన ధరలను ప్రతి దుకాణం ఎదుట తప్పనిసరిగా ప్రదర్శించాలని సంబంధిత అధికారుల ఆదేశాలు జారీ చేసినప్పటికీ, బత్తలపల్లి మండలంలో ఇక్కడ ఆ పరిస్థితి కనిపించడం లేదు. ధరల వ్యత్యాసం పై ఎవరైనా కొనుగోలు దారుడు ప్రశ్నిస్తే, ఇంకా కొత్త ధరలు అమలు కావడం లేదు, అమలు తర్వాత వర్తిస్తుంది, అంటూ వ్యాపారులు సమాధానం దాటవేస్తున్నారు. దీనితో వినియోగదారులకు తగ్గిన ధరలకు వస్తువులను కొనుగోలు చేసే అవకాశం లేకుండా పోయింది. దీని వెనక పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఎలక్ట్రానిక్ వస్తువుల నుంచి నిత్య అవసరాల వరకు జీఎస్టీ తగ్గింపు పై అధికారులు, ప్రజా ప్రతినిధులు ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రచారం చేసుకుంటున్నారు. కానీ, అధిక ధరలకు విక్రయించే వ్యాపారులపై ఎలాంటి చర్యలు



తీసుకోకపోవడం విమర్శలకు దారితీస్తుంది. కొందరు వ్యాపారుల వైఖరిని చూసి, మిగతావారు కూడా అదే అక్రమ దారిలో పయనిస్తున్నారు. ప్రచారంపై ఉన్న ఆసక్తి వాస్తవంగా ధరలు తగ్గాయో లేదో పర్యవేక్షించడంలో అధికారులకు నిబద్ధత లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది. కొత్త జీఎస్టీ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ధరలకు అమ్ముతున్న వారిపై ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, కఠిన చర్యలు చేపట్టాలి అని మండల ప్రజలు కోరుతున్నారు. దోపిడీని అరికట్టి, సామాన్యులకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం అందేలా చూడాలని వారి డిమాండ్ చేస్తున్నారు.

# రైతులంతా ఒకేసారి ఒకే రకం పంటలు వేయవద్దు

**రైతన్నా-మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత..**

**కనగానపల్లి, నవంబర్ 25:** రైతులంతా ఒకేసారి ఒకే రకం పంటలు సాగు చేసి నష్టపోవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. కనగానపల్లి మండలం మామిళ్లపల్లి గ్రామంలో ఆమె రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, కేంద్రీయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో కలిసి ఆమె ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పలువురు రైతుల ఇళ్లకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన పత్రాన్ని వారికి అందజేశారు. అన్నదాత సుఖీభవ మీకు అందిందా.... రెండు విడతలుగా ఎంత మేర సాయం అందింది.. ఇందు కోసం ఎవరికైనా డబ్బు ఇచ్చారా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. రైతులంతా ఈ పథకం విషయంలో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు 50% సబ్సిడీతో పశువుల దాణా అందజేశారు. ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే సునీత వివరించారు.



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అధికారులు రైతులు

# గ్రామాల్లో రైతన్న మీ కోసం కార్యక్రమం

**అగళి, నవంబర్ 25 :** మండలంలోని ఇనగలూరు, డొక్కలపల్లి,హెచ్చి హళ్లి, నరసంబుది గ్రామాలలో మంగళవారం వ్యవసాయ,పట్టు పరిశ్రమ,ఇతర అధికారులు రైతన్నా మీ కోసం కార్యక్రమం లో పాల్గొన్నారు,అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న వివిధ రకాల పథకాలు గురించి మండల వ్యవసాయ అధికారి నాగరాజు రైతులకు తెలిపారు. పట్టు పరిశ్రమ లో రైతులకి గల వివిధ రకాల పథకాలు, ప్రోత్సహకాలు గురించి, మల్బరి నాటి నందుకు జనరల్ కేటగిరి రైతులకి ఎకరాకు రూ. 22500 , యస్.సి, యస్.టి రైతులకి ఎకరాకు రూ.27000, అలాగే టైపు 1 షెడ్డు వెడల్పు 20 అడుగులు పొడవు 50 అడుగులు ఉంటే పట్టు పరిశ్రమ ద్వారా రూ.337500, టైపు 2 షెడ్డు వెడల్పు 20 అడుగులు పొడవు 35 అడుగులు ఉంటే పట్టు పరిశ్రమ ద్వారా రూ.247500 లబ్ది పొంద వచ్చు అని అలాగే ఉపాధి హామీ ద్వారా మల్బరీ నాటుకునేందుకు కూడా ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలియజేయడం జరిగింది.రైతు సోదరులందరూ కూడా పట్టు గూళ్లు కేజీ రేటు దాదాపు 900 ఉందని అవకాశం ఉన్న రైతు సోదరుల మల్బరి పంట సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని మడకశిర డివిజన్ పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు హనుమంతరాయ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రైతులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి మృతి

**మాజీమంత్రి రఘువీరారెడ్డి, డిసిసి బ్యాంకు ఆధ్యక్షుడు జి.జె రాజన్న నివాళులు..**

**రొళ్ల, నవంబర్ 25 :** మండల పరిధిలోని గుడ్డుగురికి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మంత్రి, పీసీసి మాజీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి కర్ణాటక తుమకూరు జిల్లా డిసిసి ఆధ్యక్షుడు జి.జె రాజన్న,వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని కుటుంబం సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ సర్పంచ్‌గా ఎన్నికై ప్రజలకు పంచాయతీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి (ఫైల్ ఫోటో )



కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

## మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పట్ల హర్షం

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన అగళి మండల టిడిపి నాయకులు..**

**అగళి,నవంబర్ 25 :** మడకశిర రెవెన్యూ డివిజన్ మంజూరు చేయడం సంతోషకరం అని అగళి మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గానికి పెనుకొండ రెవిన్యూ డివిజన్ దూరంగా ఉండడం తో వివిధ రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి రెవిన్యూ డివిజన్ పెనుకొండ కు వెళ్లాడానికి రైతులు చాలా ఇబ్బందులు పడేవారు. రైతులయొక్క సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించి మడకశిరకు రెవిన్యూ డివిజన్ ను ప్రకటించారని తెలిపారు. రెవిన్యూ డివిజన్ ను మంజూరు చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్,మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి,లకు అగళి మండల తెలుగుదేశం పార్టీ తరపున ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేసారు.



సంతోషం వ్యక్త పరుస్తున్న టిడిపి నాయకులు

## లింగ వివక్షపై అవగాహన ర్యాలీ

**అమరాపురం, నవంబర్ 25:** అమరాపురం మహిళ గ్రామైక సంఘం కార్యాలయము నందు ఏపిఎం ముత్యాలప్ప, ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో లింగ వివక్షత పై మహిళా సంఘాల సభ్యులకు, ఆనిమేలేటర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆడ, మగ తేడా లేకుండా తమ పిల్లలను బాగా చదివించాలని వారు కోరారు. అదేవిధంగా మహిళ గ్రామైక్య సంఘం కార్యాలయం నుండి జండర్ పై అవగాహన, ర్యాలీ నిర్వహించారు. జెండర్ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీ.సీ.లు భాస్కర్, నాగరాజు, శ్రీనివాసులు, గోపాలకృష్ణ, ఆనిమేటర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



లింగ వివక్షపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో రామారావు
ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సంఘాల సభ్యులు, ఆనిమినేటర్లు

# ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని విమర్శించే అర్హత ఎమ్మెల్యే పార్థసారథి రెడ్డికి లేదు

### వైసీపీ నేత బోయ లక్ష్మన్న..

**పెద్దకడబూరు, నవంబర్ 25 :**
మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని విమర్శించే అర్హత ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి రెడ్డికి లేదని వైసీపీ నాయకులు బోయ లక్ష్మన్న హితవు పలికారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడబూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రాలయంలో బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి రెడ్డి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని, వైసీపీని మంత్రాలయంలో పాతాళానికి తొక్కాలంటూ నోటికి వచ్చినట్లు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే గురించి మాట్లాడే ముందు ఆయన కుటుంబం గురించి తెలుసుకొని మాట్లాడాలన్నారు. మీరు ఆదోని ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి భూ కబ్జాలు, దౌర్జన్యం, రౌడీయిజం, మామూలు వసూళ్లు వంటి ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. భీమా కుటుంబం నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రంలోనే కాదు మూడు రాష్ట్రాల్లో ఒక బ్రాండ్ అని అన్నారు. ఈవీఎంల ట్యాపరింగ్ ద్వారా లేదా ప్రధాని మోదీ ఇమేజ్ తో గెలిచారని సొంతంగా గెలిచే సత్తా మీకు లేదన్నారు. మంత్రాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాలు ఎప్పుడూ బాలనాగిరెడ్డి వైపు ఉంటాయని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డి మరోసారి ఘన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.





సమస్యలు పరిష్కరించాలని డీఈవో శ్యామ్యూల్ పాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీటీఏ నాయకులు

# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

### డీఈవో శ్యామ్యూల్ పాల్‌కు బీటీఏ వినతి

**పెద్దకడబూరు, నవంబర్ 25 :**
పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీటీఏ జిల్లా అధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి చిరంజీవి మంగళవారం కర్నూలులో డీఈవో శ్యామ్యూల్ పాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం వంద రోజుల ప్రోగ్రామ్ అమలులో భాగంగా సెలవు రోజుల్లో పనిచేసిన కాలంలో సీసీఎల్ ఇస్తామని చెప్పిన అధికారులు ఇంతవరకు ఇవ్వకుండా ఉపాధ్యాయులను వేదిస్తున్న సంఘటనలు అక్కడక్కడ జరుగుతున్నాయని తెలిపారు. మరలా ఈ సంవత్సరం అప్పుడే వంద రోజుల యాక్షన్ ప్లాన్ ను విడుదల చేసి అమలు చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే గత మే నెలలో జరిగిన టెన్త్ పరీక్షలకు సంబంధించిన నిర్వహణ రెమ్యూనరేషన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. అధికారులు ఇచ్చిన కార్యక్రమాలను వెంటనే చేయాలని ఒత్తిడికి గురిచేసే ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీటీఏ నాయకులు మల్లికార్జున, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎంపీడీవో ప్రభావతి దేవికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించండి

### ఎంపీడీవో ప్రభావతి దేవికి వినతి

**పెద్దకడబూరు, నవంబర్ 25 :**
పెద్దకడబూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో 4వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్యను తక్షణమే పరిష్కరించాలని మంగళవారం కాలనీవాసులు ఎంపీడీవో ప్రభావతి దేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు బొజ్జప్ప, శాంతిరాజు మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీలోని మారెమ్మ అవ్వ దేవాలయం వెనుక ఉన్న నాల్గో వార్డులో గత 45 రోజులుగా తాగునీరు అందడం లేదన్నారు. దీంతో తాము తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. బీసీ కాలనీ నుంచి పైపులైను రావడంతో బీసీ కాలనీ వాసులు పైపులైనుకు అక్రమంగా రంధ్రాలు పెట్టి కొళాయిలు వేసుకున్నారని, దీంతో తమ కాలనీకి తాగునీరు రావడం లేదన్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు నిధులు లేవు వచ్చినప్పుడు వేస్తామంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆరోపించారు. కనీసం మా కాలనీలో ఉన్న పరిస్థితి కూడా చూడడం లేదన్నారు. కావున తక్షణమే అధికారులు స్పందించి మా కాలనీకి కొత్త పైపులైను వేసి తమ దాహార్తిని తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అమృత్ కుమార్, ఆనందు, అశోక్, ఎల్రేన్, దేవమాత,విజయ్ కుమార్, వీరేష్, శాంతమ్మ తదితరులు ఉన్నారు.

# మిరపపంట సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి

### ఉద్యానవన శాఖ జిల్లా అధికారి రాజాకృష్ణ..

**పెద్దకడబూరు, నవంబర్ 25 :**
మిరపపంట సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి రాజాకృష్ణ, బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి వెల్లడించారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో హెచ్‌ఓ అపర్ణ, ఏవో సుచరిత ఆధ్వర్యంలో మిరప సాగులో సమగ్ర యాజమాన్య పద్దతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మిరప పంటకు సాగు, పంటకు సంబంధించిన వివిధ దశలలో సోకే తెగుళ్లు, వాటి నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు. కాయకుళ్లు, బూడిదె తెగుళ్లు, తామర పురుగు నివారణ, నల్లదోమ నివారణ, జీవన ఎరువుల ఉపయోగాలు, కాయకమ్మ తెగులు గురించి తెలిపారు. మిరప పంట వేయడానికి ముందే గానుగ పిండి,వేపపిండి ట్రైకోడెర్మ, సూడోమొనాస్ కలిపి భూమిలో చల్లుకోవాలని, తద్వారా కాయకుళ్లు వ్యాధిని అరికట్టవచ్చునని తెలిపారు. చలి తీవ్రత అధికంగా ఉండడం వలన కాయ మీద నీటి చుక్కలు నిలబడి నల్లటి మచ్చలు వచ్చి కాయకుళ్లు తెగుళుగా మారుతుందన్నారు. ట్రైకోడెర్మ, సూడోమొనాస్ కలుపుకొని మిరప కాయలకు మందు తడిసేలా పిచికారి చేసుకోవాలని సూచించారు. తెల్లదోమ, నల్లమల, తామర పురుగు నివారణకు తగు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఉద్యానవన శాఖ జిల్లా అధికారి రాజా కృష్ణ

నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంట పూతదశలో రసం పీల్చే పురుగు ఆకులను ఆశ్రయించి రసాన్ని పూతను నాశనం చేయడం ద్వారా కాయ వంకరగా మారుతుందన్నారు. దీని నివారణకు ఎకరానికి 20 పసుపు, నీలి రంగు అట్టాలను పెట్టుకోవాలని సూచించారు. అనంతరం మిరప పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లివింగ్ ఫుడ్ ప్రాజెక్టు అసిస్టెంట్ మేనేజర్ సుమంత్, మైక్రో ఇరిగేషన్ ఏవో నాగరాజు, జెడ్బీఎన్ఎఫ్ ఇన్ చార్జ్ పద్మ, టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, వ్యవసాయ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ తోటను సందర్శించిన ఇండోనేషియా శాస్త్రవేత్తలు

**పెద్దకడబూరు, నవంబర్ 25 :**
పెద్దకడబూరు గ్రామంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి సాగు చేసిన ఆయిల్ పామ్ తోటను సీఐఆర్ఏడీ కంపెనీ ఇండోనేషియా శాస్త్రవేత్త విజయన్, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆదిత్య మంగళవారం సందర్శించారు. ఆయిల్ ఫామ్ తోటల సాగుపై రైతులకు సూచనలు, సలహాలను ఇచ్చారు. అతి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని ఇచ్చే ఆయిల్ పామ్ పంట అన్నారు. ఉద్యాన శాఖ నుంచి 100 శాతం సబ్సిడీతో మొక్కలు ఇవ్వడంతోపాటు నాలుగు సంవత్సరాలపాటు మెయింటెనెన్స్ ఖర్చుకై తోడ్పాటు ఉందని పేర్కొన్నారు. ఈ ఆయిల్ పామ్ పంట సాగును చేపట్టదలచిన రైతులు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారిణి అపర్ణ, వ్యవసాయ మండల అధికారిణి సుచరిత, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమంత్ పాల్, ఫీల్డ్ ఆఫీసర్స్ నాగరాజు, బడెప్ప, గాదిలింగ, రైతులు పాల్గొన్నారు.



శాస్త్రవేత్తను సన్మానిస్తున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి



ఆయిల్‌పామ్ పంటను పరిశీలిస్తున్న ఇండోనేషియా శాస్త్రవేత్త విజయన్

# పెద్దకడబూరులో రెండవ రోజు రైతన్న కోసం కార్యక్రమం

**పెద్దకడబూరు, నవంబర్ 25 :**
పెద్దకడబూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం నిర్వహించ తగలబెట్టిన రైతన్న కోసం కార్యక్రమం రెండవ రోజు మంగళవారం టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, బూత్ యూనిట్ ఇన్ చార్జ్ తలారి అంజీ వేర్వేరుగా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి రైతులను కలిసి కూటమి ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కోసం అన్నదాత సుఖీభవతో అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతాంగానికి రెండు విడతలలో 7 వేలు చొప్పున రూ. 14 వేలు ముఖ్యమంత్రి చంద్రబాబు జమ చేశారని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే పాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



పెద్దకడబూరులో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



పెద్దకడబూరులో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

## వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ

**విజయనగరం, నవంబర్ 25:**
ప్రపంచంలో ఎక్కడైనా అనాధ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు పెరిగిపోతున్నాయంటే..అక్కడ మానవత్వానికి చెదలు పడుతున్నాయన్న సంకేతాన్ని సూచిస్తుందని సూఫీ అభిషిక్తులు, హజరత్ ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ ఎండీ ఖలీల్ బాబు అన్నారు. మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా (ర.అ.) 89 వ జన్మ దినోత్సవ వేడుకలు మంగళవారం జరిగాయి.



తుంబిగనూర్ లో రైతన్న మీ కోసం కార్యక్రమంలో అధికారులు, నాయకులు

# రైతుల కోసమే రైతన్న మీ కోసం ..

**కోసిగి, నవంబర్ 25 :**
కోసిగి మండలం పరిధిలోని తుంబీగనూర్,సాతనూరు, చిర్తన కల్లు గ్రామాలలో మంగళవారం నాడు వ్యవసాయ శాఖ అధికారి వరప్రసాద్ ఇరిగేషన్ ఏఈ రవిప్రసాద్ మార్కెటింగ్ శాఖ అధికారి మహేశ్వరి అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కోసిగి మండల వ్యవసాయ అధికారి ఎం వరప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు పండించటం, వ్యవసాయంలో టెక్నాలజీని ఉపయోగించటం, ఫుడ్ ప్రాసెసింగ్ , పాడి పరిశ్రమ, చేపల పెంపకం, పట్టు పరిశ్రమ, బిందు సేద్యం , ఉద్యాన పంటల వైపు ప్రోత్సహించడం, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం గురించి మరియు ప్రభుత్వం నుంచి రైతులకు అందుతున్న పథకాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమం వారం రోజులపాటు వ్యవసాయ మరియు అనుబంధ శాఖ సిబ్బంది అందరూ గ్రామాలలో పర్యటించి ప్రతి వ్యవసాయ కుటుంబాన్ని దర్శించి రైతులకు అవగాహన కల్పిస్తామని అన్నారు. డిసెంబర్ 3వ తారీఖున ప్రతి రైతు సేవ కేంద్రంలో వారం రోజుల పాటు రైతులతో చర్చించిన అంశాలను దృష్టిలో పెట్టుకుని రాబోవు ఐదు సంవత్సరాల కొరకువ్యవసాయ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది, టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు.



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

# పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలి

### దీక్షలకు బిజెపి నేతల సంఘీభావం..

**ఎమ్మిగనూరు నవంబర్ 25:**
పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలి ఎఐటియుసి, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. కౌన్సిలర్ దయాసాగర్, బిజెపి నేత దేశయ్ గురు రాజా రావు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎమ్మిగనూరు మున్సిపల్ కాలర్మికుల కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్తామని నాయకులు అన్నారు.



దీక్షల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

# మామను హత్యచేసిన అల్లుడి అరెస్ట్

### సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి ..

**కోసిగి, నవంబర్ 25 :**
బిడ్డను ఇచ్చిన మామను హత్య చేసిన అల్లుడు చిన్న బొంపల్లి గ్రామానికి చెందిన ముద్దాయి కొలిమి నరసింహులును మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ మంజునాథ్ ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోసిగి మండలం దుద్ది గ్రామానికి చెందిన క్రింది గోవిందయ్యకు తిప్పమ్మ అనే మహిళతో వివాహమై వారికి ఇద్దరు కొడుకులు ముగ్గురు కుమార్తెలు సంతానం ఉన్నారని ఇందులో పెద్ద కూతురైనా వీరేశమ్మను మండల పరిధిలోని చిన్నభూంపల్లి గ్రామానికి చెందిన ముద్దాయికొలిమి నరసింహులు కు ఇచ్చి వివాహం చేసారని తెలిపారు కానీ మద్యం త్రాగడానికి అలవాటుపడ్డ సదరు నరసింహులు మద్యం సేవించినప్పుడు విచక్షణ కోల్పోయి దురుసుగా ప్రవర్తించేవాడని వారు తెలిపారు. కాగా ఈ నెల 15 వ తేదీన గోవిందయ్య తన కుటుంబ సభ్యులు మరియు అల్లుడైనా నరసింహులుతో కలిసి మండల పరిధిలోని కొల్మాన్ పేట గ్రామానికి బంధువుల పెళ్ళికి వెళ్లి , గోవిందయ్య వివాహం అనంతరం 16 వ తేదీన ఒక్కడే దుద్ది గ్రామంలోని తన ఇంటికి వచ్చాడన్నారు. తర్వాత మరుసటి రోజు అనగా 17 వ తేదీన సాయంత్రం సమయంలో అల్లుడైనా నరసింహులు కూడా దుద్ది గ్రామానికి వచ్చాడని. తర్వాత ఇద్దరు బాగా మద్యం సేవించిన తర్వాత అల్లుడు నరసింహులు తన మామ అయిన గోవిందయ్యతో నేను పెళ్లి దగ్గర ఉన్న నా భార్య వద్దకు వెళ్తున్నని చెప్పడం జరిగిందన్నారు. అదే సమయంలో మామ అయిన గోవిందయ్య నరసింహులుతో నీ భార్య దగ్గరికే పోతావో, లేక ఇంకా వేరేవాళ్ళ దగ్గరికి పడుకోవడానికి పోతావో ,నీకు మా కూతురు ను ఇచ్చినప్పట్టి నుండి మాకు మా కూతురుకు మనశాంతి లేకుండా పోయిందని, బందువుల దగ్గర కూడా మర్యాద లేకుండా పోయిందని తిట్టి నరసింహులు చెంప మీద కొట్టగా, అంతట నరసింహులు కోపముతో నన్నే ఈ విదంగా అవమానకరంగా తిట్టి కొడతావా అంటూ మంచం మీద కూర్చున్న గోవిందయ్యను మంచం మీదకు తోసి, ఎదపై కూర్చొని గొంతు నలిమి హత్య చెయ్యడం జరిగినదని వారు తెలిపారు.. ఈ సంఘటన గురించి మృతుని భార్య తిప్పమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి ముద్దాయి నరసింహులును అరెస్ట్ చేసి ఆదోని కోర్టుకు తరలించినట్లు సిఐ మంజునాథ్ ఎస్సై రమేష్ రెడ్డిలు తెలిపారు.



నిందితుడు నరసింహులును అరెస్ట్ చేసిన పోలీసులు

# అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా చుడాలి

### పొదుపు మహిళలు ర్యాలీ

**ఎమ్మిగనూరు నవంబర్ 25:**
ఎమ్మిగనూరు మండలంలో "నయీ చేతన్ 4.0 మార్పు కోసం ముందడుగు" జాతీయ కార్యక్రమం- జెండర్ సమానత్వం కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర మంత్రి ప్రారంభించిన వర్చువల్ కార్యక్రమానికి ఎంపీడీఓ ఎ ఒ అనసూయమ్మ మేడం, తహసీల్దార్ ఆఫీస్ సిబ్బంది, ఐసిడిసిసూపర్ వైజార్ సిబ్బంది , పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది, వెలుగు ఆఫీస్ నుండి ఏపిఎం జయశ్రీ అధికారులు, ప్రగతి మండల సమాఖ్య జెండర్ కమిటీ సభ్యులు చందబీ, రాధమ్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జెండర్ ప్రతిజ్ఞ, మానవహారం, మహిళలపై హింసకు వెతిరేకంగా ర్యాలీ నిర&ంహించారు.



ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆఫీస్,సిబ్బంది తహసీల్దార్ సిబ్బంది ఆ, వెలుగు సిబ్బంది సీసీ లు నల్లన్న, అరుణ, రాజన్న, ఈరమ్మ, అకౌంటెంట్ సరస్వతి, విఓఏ బాషా, నడవలయ్య, ఉష జ్యోతి,ఎల్లన్న లు,మండల జెండర్ కమిటీ సభ్యులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు



ర్యాలీ నిర్వహిస్తున్న పొదుపు మహిళలు

## సీఎం చంద్రబాబును కలిసిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం రూరల్, నవంబర్ 25 :**
అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి దృష్టికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు తీసుకెళ్లారు. నేడు విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు చంద్రబాబు గారిని ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం గురించి చర్చించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డిపిఆర్ లు కూడా సిద్ధం చేశామని.. ప్రజల ఇబ్బంది దృష్ట్యా వీటికి వెంటనే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు గారు కూడా సానుకూలంగా స్పందించారు.




సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కూటమి నేతలు

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**రామకుప్పం, నవంబర్ 25:** స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సిసి రోడ్డు నిర్మాణానికి కూటమి నేతలు భూమి పూజ చేశారు. మంగళవారం పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నడూ లేని విధంగా కోట్ల రూపాయలు నిధులను కేటాయించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలన్నారు. ప్రతి ఒక్కరికి లబ్ధి పొందేలా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు నేతలు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి కూటమి అభ్యర్థులను గెలుపుకు సంసిద్ధం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత మునస్వామి, టిడిపి మండల అధ్యక్ష మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సీతాపతి, చిన్న కృష్ణ, కామరాజు నాయక్, రవి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గురుకుల పాఠశాలలో శుభ్రతపై పలు సూచనలు ఇస్తున్న డాక్టర్ సురేష్ బాబు

## గురుకుల పాఠశాలను సందర్శించిన కూటమినేతలు

*గదుల్లో అపరిశుభ్రతపై అసంతృప్తి ..*
*ఉడా చైర్మన్ డా: సురేష్ బాబు..*

**రామకుప్పం, నవంబర్ 25:** మండల కేంద్ర సరిహద్దులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కూటమి నేతలు సందర్శించారు. మంగళవారం గురుకుల హాస్టల్ లో పరిశుభ్రతపై ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్న గదుల్లో చెత్తాచెదారం పేరుకుపోయిందని నేతలు చీపురును తీసుకొని శుభ్రపరిచారు. పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బందికి గదుల పరిశుభ్రతతో పాటు పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్యం పట్ల మెరుగైన భోజనం వసతులు కల్పించాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యంతో పాటు మెనూ పాటించాలన్నారు. పాఠశాల పై ప్రత్యేక చర్యలు తీసుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర నేత మునస్వామి, టిడిపి మండల అధ్యక్ష ,మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మహమ్మద్ రఫీ , సీతాపతి, చిన్న కృష్ణ, రామరాజు నాయక్, రవి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, పద్మనాభ రెడ్డి, అల్లి శీన, బాలు ,సుబ్రి , నియాజ్, కేశవరెడ్డి, మంజునాథ్, సుబ్బన్న, అమర్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఒకేషనల్ విద్యార్థులకు క్షేత్ర స్థాయి అవగాహన

*ఓజేటి కమిటీ సభ్యులు బుచ్చిబ్బాయి ..*

**హిరమండలం, నవంబర్ 25:** ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు క్షేత్ర స్థాయి లో ప్రాక్టికల్ అవగాహన కల్పించడం జరుగుతుందని ఓజేటి శ్రీకాకుళం జోన్ -2 కమిటీ సభ్యులు అందవరపు.బుచ్చిబ్బాయి తెలిపారు.డివిఈవో ఆదేశాల మేరకు మంగళవారం హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మెకానికల్, ఆటోమొబైల్,ఈ ఈ టి ఒకేషనల్ విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో నిర్వహించిన ప్రాక్టికల్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యాంశాల కు సంబంధించి క్షేత్ర స్థాయిలో ప్రాక్టికల్ ద్వారా అవగాహన కల్పించడం వలన విద్యార్థులకు సులభతరంగా అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.వీటివలన మంచి ఫలితాలు సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు.డిశంబర్31 వరకు ఓజేటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొత్తూరు.ధనుంజయరావు, రవితేజ పాణి గ్రాహి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు కలిసిన వైకాపా నేతలు

**అనంతపు,రం , నవంబర్ 25:** జిల్లాలో అరటి రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి , సింగనమల, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్తలు సాకే శైలజనాథ్ , తలారి రంగయ్య గారు , విశ్వేశ్వరరెడ్డి , యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్ల మారుతి నాయుడు , ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్ కలిశారు.

# పెద్ద జొన్నవరం, ఎర్రబల్లి గ్రామాల్లో రైతన్న మీ కోసం

### ఏవో అమర్నాథ్ రెడ్డి..

**దువ్వూరు, నవంబర్ 25:** డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలని రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అమర్నాథ రెడ్డి రైతులకు సూచించారు. మండల పరిధిలోని పెద్ద జొన్నవరం, ఎర్రబల్లి గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం మండల వ్యవసాయ అధికార అమర్నాథ్ రెడ్డి నిర్వహించారు. రైతన్న మీకోసం కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో రైతులు ఆధునిక పద్ధతులు ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకొని లాభసాటిగా ముందుకెళ్లాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో లాభసాటి పంటలు సాగు చేసి ప్రస్తుత పరిస్థితుల్లో రైతన్నలు అధిక ఆదాయం సాధించాలని మూస పద్ధతిలో వ్యవసాయంలో ఎప్పుడు పండించే పంటలు కాకుండా అధిక ఆదాయం వచ్చే పంటలు ముఖ్యంగా ఉద్యానవన పంటలు, మార్కెట్ ఆధారిత పంటలు, తెలుసుకొని సాగు చేసుకోవాలని, అలాగే పెట్టుబడి ఖర్చు పంటలకు తగ్గించి ఆధునిక పద్ధతులను అవలంబిస్తే ఆదాయం రెట్టింపు అవుతుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మనోజ్, ఫరీదా, మరియు రైతులు పాల్గొన్నారు.


రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్న ఏవో అమర్నాథ్ రెడ్డి

# ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### సిపిఐ బ పట్టణ కార్యదర్శి పి బాలు..

**బద్వేల్, నవంబర్ 25:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపాలెం దళితవాడకు మంచినీటి డ్రైనేజీ సౌకర్యాలను కల్పించాలని సిపిఐ మద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో బద్వేల్ మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి. బాలు మాట్లాడుతూ బద్వేల్ పట్టణం లక్ష్మీపాలెం దళితవాడకు ఎన్నో సంవత్సరాలుగా మంచినీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేయగా ఇటీవల కాలంలో మునిసిపాలిటీ అధికారులు చేతిపంపు రిపేరు చేసి ప్రయత్నం చేశారని అయినా కూడా ఆ చేతి పంపు నీరు సరిగా రావడం లేదని దాని స్థానంలో మోటర్ బిగిస్తే బాగుంటుందని కమిషనర్‌కి తెలిపారు. బ్రహ్మసాగర్ దళితవాడలో కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని డ్రైనేజీ వ్యవస్థ లేక చాలా ఇబ్బంది పడుతున్నారని దీనివల్ల రోడ్ల అపరిశుభ్రమై చిన్న వర్షం వచ్చినా రోడ్లపై నీరు వారే మురికి చేరుతుందని దీనివల్ల పిల్లలు పెద్దలు రోగాలను బారిన పడే అవకాశం ఉందని తక్షణం మంచినీటి సౌకర్యం వీధిలైట్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచే విధంగా మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. పట్టణ నాయకులు మునిరత్నం రమణ శంకర్ గ్రామస్తులు ప్రహల్లాద మహిళలు పాల్గొన్నారు.


ప్రజా సమస్యలపై మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

# లింగ వివక్ష లేకుండా చేయడమే జెండర్ క్యాంపైన్ ఉద్దేశ్యం

### ఎంపీడీవో రాధాకృష్ణ వేణి.. ఏపిఎం అపర్ణ..

**ముద్దనూరు, నవంబర్ 25:** ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై వివక్ష, హింస, అసమానతలను తొలగించి లింగ వివక్షత లేకుండా చేయడమే జండర్ క్యాంపైన్ ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, ఏపిఎం అపర్ణ పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం మహిళల హక్కుల పరిరక్షణ, సామాజిక సవాళ్ళను అధికమిస్తూ 2025-26 జెండర్ కాంపెయిన్ లో జాతీయ స్థాయిలో కేంద్ర వ్యవసాయ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ జెండర్ కాంపెయిన్ కార్యక్రమాన్ని వర్చువల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వీ సీ ద్వారా స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో సమైక్య సభ్యులు అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ జెండర్ కాంపెయిన్ అంటే లింగ వివక్ష నిర్మూలన, లింగ సమానత్వం, మహిళలకు సమాన హక్కులు- సమాన అవకాశాలు, మహిళా నాయకత్వం - ముఖ్యంగా మహిళలు, బాలికలతో పాటు సమాజం మొత్తానికి అవగాహన కల్పించడమేనని అన్నారు. ఈనెల 25 నుండి డిసెంబర్ 25 వరకు ఈ కార్యక్రమం పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ ఓబి లు, వివో ఏలు, సీసీలు, సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర మంత్రి వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారిణులు


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# రైతు సంక్షేమమే లక్ష్యం

### డీసీసీబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..

**బద్వేల్, నవంబర్ 25:** రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి చెప్పారు. అన్నదాతల్లో అవగాహన కోసం "రైతన్నా.. మీకోసం" పేరుతో సోమవారం నుంచి డిసెంబర్ 2 వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాటాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలనే లక్ష్యంతో పోలవరం సహా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చిన్న, పెద్ద నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులన్నీ వేగంగా చేపట్టడంతో పాటు, డ్రిప్, స్ప్రింక్లర్ సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని, బిందు సేద్యంపై 100 శాతం రాయితీ పథకాన్ని పునరుద్ధరించామని తెలిపారు. తాజాగా రైతన్నల కోసం కిసాన్ డ్రోన్ సేవలు కూడా తీసుకొచ్చామని డీసీసీబీ చైర్మన్ చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20,000 ఇస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే రెండు విడతల్లో రాష్ట్రంలోని 46,86,838 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.14 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేసినట్టు డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.



# శ్రీశైలం టోల్‌గేల్ వద్ద వాహనాల తనిఖీ

**శ్రీశైలం, నవంబర్ 25:** శ్రీశైల దేవస్థానం పరిధిలో టోల్‌గేల్ వద్ద జిల్లా ఎస్పీ సునీల్ శరన్ ఆదేశాలు, ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయ నాయక్ సూచనలతో శ్రీశైలం సిఐ జి. ప్రసాదరావు వాహనాల తనిఖీ నిర్వహించారు. దేశనలుమూలల నుంచి భక్తులు శ్రీశైలం వస్తున్నందున శ్రీశైలం దేవస్థానం టోల్‌గేల్ వద్ద సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా శ్రీశైలం సిఐ జి. ప్రసాదరావు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీశైలం దేవస్థానం టోల్‌గేల్ వద్ద పోలీస్ సిబ్బంది, శ్రీశైలం దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది 2 సెక్షన్లు గా ఉండి మూడు షిఫ్టులో 24 గంటలు పనిచేస్తూ తనిఖీలు చేపట్టారు. శ్రీశైల క్షేత్రంలోకి నిషేధిత వస్తువులు మద్యం, గుట్కా మాంసం రాకుండా చూడడం, ఇతర మతాలకి సంబంధించిన స్టిక్కర్లతో వాహనాలు రాకుండా తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ జీ ప్రసాద్ రావు తెలిపారు.


శ్రీశైలం టోల్గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐజి ప్రసాదరావు ,పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది



శ్రీశైలం టోల్గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐజి ప్రసాదరావు ,పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది


వైద్య సేవలు అందిస్తున్న ఎస్బిఐ ఫౌండేషన్ సిబ్బంది

## నేచర్ ఎస్బిఐ ఫౌండేషన్ సహకారంతో గ్రామాల్లో వైద్య సేవలు

**దువ్వూరు, నవంబర్ 25:** దువ్వూరు మండలం చిన్నసింగన్నపల్లి గ్రామంలో ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు వివిధ రకాల జబ్బులకు పరిక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి వరకు ఇరవై గ్రామాల్లో వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ డాక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా మన చుట్టూ ప్రదేశాలు శుభ్రంగా ఉండేలా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ వారు కె.బంగారుబాబు, డాక్టర్. కె. ఆర్ ప్రభంజన్ ,ఫార్మసిస్ట్ ఎస్. మహేశ్వరి ,ల్యాబ్ టెక్నీషియన్, ఎస్. గౌస్ మొహిద్దిన్ ,స్టాఫ్ నర్స్ పి. దీప్తి, వెహికల్ ఆపరేటర్ మహబూబ్ బాషా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



వెంకటేశ్వర బాబును సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

## స్టేట్ కౌన్సిలర్ వెంకటేశ్వరబాబుకు ఘన సన్మానం

**దువ్వూరు, నవంబర్ 25:** ఎస్టీయు కడప జిల్లా అధ్యక్షులు నర్రెడ్డి సంగమేశ్వరరెడ్డి, స్టేట్ కౌన్సిలర్ వెంకటేశ్వరబాబును కృష్ణంపల్లె ఎయిడెడ్ పాఠశాల నందు కరస్పాండెంట్ నరసింహరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య, ఆర్థిక కార్యదర్శి సుబ్రహ్మణ్యం, స్టేట్ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, మరియు దువ్వూరు మండల విద్యాశాఖ అధికారి భాస్కర్, జడ్.పి.టి.సి. కృష్ణయ్య యాదవ్, కృష్ణంపల్లి మాజీ సర్పంచ్ రమణయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు సి. వీరారెడ్డి,మండల ఎస్టీయు కార్యకర్తలు నరసింహారెడ్డి, నాగేంద్ర, రామయ్య, రమణమూర్తి రాజు, నాగరాజు, రమేష్, ఈశ్వరయ్య, రవి కుమార్ రెడ్డి, మురళీ, పట్నాయక్, భాష, భాస్కర్, రాంమోహన్, సురేష్, రమణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భైరసముద్రం చెరువుకు జలకళ

**బ్రహ్మసముద్రం, నవంబర్ 25:** ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేక చొరవ, అధికారులతో జరిపిన సంప్రదింపుల వల్లే నేడు భైరసముద్రం చెరువుకు బీటీపీ జలాలు వచ్చాయని టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు పేర్కొన్నారు. మంగళవారం ఆయన భైరసముద్రం గ్రామంలో బీటీపీ కాలువ ద్వారా చెరువుకు నీరు వస్తున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ.. భైరసముద్రం చెరువుకు నీరు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే సురేంద్ర బాబు స్వయంగా అధికారులతో మాట్లాడి, నీటిని చెరువులోకి విడుదల చేయించారని తెలిపారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగానే కాలువ ద్వారా నీరు పరవళ్లు తొక్కుతూ చెరువుకు చేరుతోందన్నారు.


హుండీ లెక్కింపు పర్యవేక్షిస్తున్న ఆలయ అధికారులు

## శ్రీశైల మల్లన్న హుండీ లెక్కింపు

**శ్రీశైలం, నవంబర్ 25 :** శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీకమాసంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కించారు. దేవస్థానానికి మొత్తం రూ. 7,27,26,400 నగదు వచ్చింది కార్తీకమాసంలో ఇంత అధికమొత్తంలో హుండీ రాబడి లభించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.గత సంవత్సరం కార్తీకమాసంలో రూ. 5,96,92,376 కానుకలు వచ్చాయి. గత సంవతర్సరం కార్తీకామసం కంటే ఈ సంవత్సరం కార్తీకమాసంలో రూ.1,30,34,024 అధికంగా కానుకలు వచ్చాయి. 117 గ్రాముల 800 మిల్లీగ్రాముల బంగారం, 7 కిలోలు 230 గ్రాముల వెండి వచ్చాయి. అదేవిధంగా 646 యుఎస్ఏ డాలర్లు, 120 యు.ఏ.ఈ దిర్హామ్స్, 85 సౌదీ రియాల్స్, 136- కత్తార్ రియాల్స్, 30 సింగపూర్ డాలర్లు, 85 ఇంగ్లాడ్ పౌండ్స్ , 200 ఓమన్ బైంసా, 25 ఆస్ట్రేలియా డాలర్లు వచ్చాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో హుండీల లెక్కింపు చేపట్టారు. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు మరియు దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


హుండీ లెక్కింపులో పాల్గొన్న ఆలయ సిబ్బంది శివసేవకులు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వక్తలు

## కేజీబీవీలో అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవం

**గుత్తి నవంబర్ 25:**
గుత్తి పట్టణంలోని కేజీబీవీలో మంగళవారం అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేక దినం పురస్కరించుకొని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి.శ్వేత ఆధ్వర్యంలోకేజీవీబీ కళాశాల మరియు కాలేజీ యందు అవగాహన సదస్సును ఉద్దేశించి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్వేత మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీల పట్ల జరుగుతున్న అత్యాచారాలు లైంగిక వేధింపులను అడుగడుగున అవమానాలను అన్నింటినీ అరకడదామని స్త్రీని బ్రతికిద్దామని ఈ యొక్క అంతర్జాతీయ శ్రీ హింస వ్యతిరేక దినముగా పరిగణించబడినది.కనుక నేటి సమాజంలో జరుగుతున్న అత్యాచారాలు లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై న్యాయవ్యవస్థ యందు కఠినంగా శిక్షించబడతారని తెలియజేశారు. ఏదైనా ఇబ్బందులు ఎదురైనట్లయితే ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ డయల్ 100,112 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు తెలపాలని సూచించారు. ఈ కార్యక్ర%శీ% లో ప్యానల్ అడ్వకేట్ బీసీ గంగాధర్ కుమార్ ,గుత్తి ఎస్ఐ సురేష్, గుత్తి చైల్డ్ లైన్ మాజీ కో ఆర్డినేటర్ టి బాలాజీ, కళాశాల ప్రిన్సిపాల్ వారు ,టైపిస్ట్ ఎస్.సాదిక్ వలి మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## యలగలవంక తండాలో చోరీ

### లక్ష నగదు, 15 తులాల వెండి అభరణాలు దోచుకెళ్లిన దుండగులు..

**బెళుగుప్ప, నవంబర్ 25:**
పెళ్ళి నిర్చితార్థం కోసం తెచ్చి లక్ష రూపాయల నగదు, 15 తులాల వెండి ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లిన సంఘటన బెళుగుప్ప మండలం పరిధిలోని యలగలవంక తండాలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెళుగుప్ప మండల పరిధిలో ని యలగలవంక తాండా కు చెందిన గోపాల్ నాయక్ కు, శివకుమార్ నాయక్, రాజ్ కుమార్ నాయక్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. తొందరలో రాజ్ కుమార్ నాయక్ కు వివాహం నిశ్చితార్థం ఉండడంతో మొక్కజొన్న పంటను అమ్మి తెచ్చిపెట్టిన సుమారు 1 లక్ష రూపాయల నగదు, 15 తులాల వెండి ఆభరణాలు ( గిరిజన సాంప్రదాయ ఆభరణాలు ) తెచ్చి ఇంట్లో ఉంచారు.శనివారం రాత్రి గోపాల్ నాయక్ కుటుంబ సభ్యులు పక్కనే ఉన్న మరొక ఇంట్లో నిద్రించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బీరువా, ట్రంక్ పెట్టే తాళాలను పగలగొట్టి 1 లక్ష రూపాయల నగదు తో పాటు, 15 తులాల వెండి ఆభరణాలను దోచుకుని వెళ్లారు. మంగళవారం ఉదయం ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళాలు ట్రంక్ పెట్టెను పగలగొట్టి దోచుకొని వెళ్లిన దృశ్యాలను చూసి బాధితులు గోపాల్ నాయక్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. వెంటనే సమాచారాన్ని పోలీసులకు అందించడంతో యస్ఐ శివ, ట్రైనీ ఎస్ఐ మహేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం క్లూస్ టీమ్ రంగంలోకి దిగి ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. బాధితుడు గోపాల్ నాయక్ కుమారుడు శివకుమార్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ పేర్కొన్నారు.



యలగలవంక తాండా శివకుమార్ నాయక్ ఇంట్లో బీరువా, ట్రంకు పెట్టి తాళాలను పగలగొట్టి డబ్బులు వెండి ఆభరణాలను దోచుకుని వెళ్లిన దుండగులు

## మాజీ ఎంపీ రంగయ్య హుందాగా మాట్లాడాలి

**బ్రహ్మసముద్రం, నవంబర్ 25:**
గ్రూప్-1 అధికారిగా పనిచేసిన మాజీ ఎంపీ రంగయ్య కనీస పరిజ్ఞానం లేకుండా, ఏకవచనంతో తమ నాయకులపై వ్యంగ్యంగా మాట్లాడటం మానుకొని, హుందాగా ప్రవర్తించడం నేర్చుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు హితవు పలికారు. మంగళవారం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో టీడీపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉషాశ్రీ చరణ్, ఎంపీగా రంగయ్య ఉన్నప్పటికీ ఇద్దరి మధ్య సఖ్యత లేకపోయిందన్నారు.

# రైతులకు ఎల్లవేళలా ప్రభుత్వం అండ

### మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి ..

**కణేకల్ నవంబర్ 25:**
తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి అన్నారు. కనేకల్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మరెంపల్లి గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అన్నివేళలా అండదండలుగా ఉంటూ వారి కష్టాలను తీరుస్తుందన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రైతులు పెట్టుబడి తగ్గించుకొని దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకుని దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ లో భాగంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ఒకటి, రెండు విడతల్లో భాగంగా రైతుల ఖాతాల్లోకి 7000 రూపాయలు చొప్పున జమ చేయడం రెండు విడుదలకు 14000 రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు కాకుండా రైతులకు అన్నివేళలా సలహాలు సూచనలు పంట దిగుబడులను పెంచుకోవడం చీడపీడ నివారణల పై అవగాహనను కల్పిస్తూ రైతుల పంటల సాగు పెంపు ఏ విధంగా చేసుకోవాలో తగు సూచనలు వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్నారన్నారు. అదేవిధంగా తుఫానుల వల్ల పంట నష్టం జరిగిన రైతులకు కేంద్ర సహకారంతో రైతన్నలకు పరిహారం అందించే



రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు రైతులు వ్యవసాయ అధికారులు



రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు మారుతి,అశోక్ గౌడ్ కృష్ణారెడ్డి, కురుబారి హరి, పాటిల్ నాగరాజు, కురబచంద్ర అగ్రికల్చర్ అధికారి కుమార్

కార్యక్రమం సైతం చురుకుగా ప్రభుత్వం కొనసాగింపు చేస్తుందన్నారు. ఈ మధ్యనే యూరియా కొరత విషయంలో సైతం కేంద్రాన్ని ఒప్పించి ఆంధ్రప్రదేశ్ కు అధిక మొత్తంలో ఎరువులను, పిచ్చికారి మందులను, యూరియాను తెప్పించి రైతులకు అందించడం జరిగిందన్నారు. పంటలు పూర్తయ్యేంత లోపు రైతులకు పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు వెంటనే రైతుల అకౌంట్లో వేసింది అన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు ఇవ్వడంలో ఎంత ఆలస్యం చేసిందో రైతులకు ఎన్నటికీ మర్చిపోలేదన్నారు. రైతులను పరామర్శించడానికి వెళ్లిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెడ్ కార్పెట్ వేయించుకొని రైతులను పలకరించే విధానం ఎలా ఉందో అందరికీ తెలుసు అన్నారు. 74 సంవత్సరాలు కలిగిన మన యువ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులను ఏ విధంగా ఓదార్చారో రాష్ట్ర ప్రజలకు రైతులకు తెలుసు అన్నారు. కాబట్టి రైతులను ఎల్లవేళలా ఆదుకునేది ఒక్క టీడీపీ ప్రభుత్వమేనని రాబోవు రోజుల్లో మరిన్ని అద్భుతమైన కార్యక్రమాలు రైతుల కోసం చేపట్టబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్, ఉప్పర సంఘం డైరెక్టర్ ఆనంద్ రాజ్, మాజీ మండల కన్వీనర్ లాలేప్ప, చంద్రశేఖర్ గుప్తా, చాంద్ భాష,మాబు సాబ్, వెంకటేష్ చౌదరి, అనిల్ చౌదరి ఈరప్ప,వరుణ్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



డాక్టర్ కార్తీ కుమార్ రెడ్డి సంతాప సభలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న

# అందరివాడు డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి

### డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి సంతాప సభ.. టీడీపీ నాయకులు, అధికారులు..

**బెళుగుప్ప, నవంబర్ 25:**
బెళుగుప్ప మండలం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి అందరివాడని, పేదలకు మంచి వైద్య సేవలు అందించి మన్ననలు పొందాడని డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి సంతాప సభలో టీడీపీ నాయకులు, అధికారులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల పంపనూరు వద్ద హంద్రీనీవా కాలువలో ఈతకు వెళ్లి, ప్రమాదవశాత్తు మృతి చెందిన డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి సంతాప సభను వైద్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్దతిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న, సర్పంచ్ సాలిబాయి,సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, సీనియర్ వైద్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రిషి డాక్టర్ రవికుమార్, సూపర్వైజర్ వెంకటరమణ, ఇతర వైద్య సిబ్బంది, డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి మన మండలం దుద్దేకుంట గ్రామానికి చెందిన రైతు కుటుంబంలో జన్మించిన వారన్నారు. గత ఐదు సంవత్సరాలుగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిగా ఉంటూ ప్రజలకు మంచి వైద్య సేవలు అందిస్తూ గుర్తింపు



డాక్టర్ కార్తీ కుమార్ రెడ్డి సంతాప సభలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున

తెచ్చుకున్నారన్నారు. అలాగే వైద్య సిబ్బంది తో కూడా వారిని ప్రోత్సహిస్తూ, సమన్వయంతో విధినిర్వహణలను చేయించే వారన్నారు. అటువంటి మంచి వ్యక్తి నేడు అందరి మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. దురదృష్టవశాత్తు మృతి చెందడం ఇంకా అందరిలో బాధ ఉందన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న, సర్పంచ్ సాలిబాయి,సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, సీనియర్ వైద్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక,డాక్టర్ రిషి,డాక్టర్ రవి కుమార్,హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, వైద్య సిబ్బంది, ఫార్మసిస్ట్ రాంబాబు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు...



గంగవరం గ్రామంలో కోటి సంతకాల సేకరణ చేపట్టిన వైసిపి నాయకులు

## గంగవరంలో కోటి సంతకాల సేకరణ

**బెళుగుప్ప, నవంబర్ 24 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని గంగవరం గ్రామంలో మంగళవారం జిల్లా స్థానిక వైసిపి నాయకులు, యువత ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు చేపట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాలతో నాయకులు, యువత ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం వలన జరిగే నష్టాలు, కష్టాల గురించి ప్రజలకు వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో 17 నూతన మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే తమ పిల్లల భవిష్యత్తు వైద్య విద్య అంధకారంగా మారుతుందని నాయకులు ప్రజలకు వివరించారు.దీన్ని వ్యతిరేకిస్తూ వైసిపి కోటి సంతకాల సేకరణ చేపట్టిందని, ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలంటూ ప్రజలను కోరుతూ సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.





శ్రీ ఆగులూరప్ప స్వామి దేవాలయం పూజారులకు దూపదీప నైవేద్యం ఖర్చులకు నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న భక్తులు

## శ్రీ ఆగులూరప్ప స్వామి దేవాలయం అర్చకులకు ధూపదీప నైవేద్యాల పథకం వర్తింప చేయాలి

**బెళుగుప్ప, నవంబర్ 25:**
పురాతనమైన శ్రీ ఆగులూరప్ప స్వామి దేవాలయం అర్చకులకు కూడా ధూప దీప నైవేద్యముల పథకమును వర్తింపజేసి ఆదుకోవాలని భక్తులు రిటైర్డ్ టీచర్లు ఈశ్వరప్ప,సిరిపురం నాగరాజు, ఆగులూరప్ప, కల్లప్ప, రామాంజనేయులు కోరారు. మంగళవారం స్థానిక శ్రీ ఆగులూరప్ప స్వామి దేవాలయం వద్ద వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్యాత్మిక సాంస్కృతిక చారిత్రక ప్రాముఖ్యతను గుర్తిస్తూ పూజారులకు ధూప దీప నైవేద్యం పథకం ద్వార 7వేల రూపాయలు ధూప దీప నైవేద్యానికి ఖర్చులకు 3వేల రూపాయలను మంజూరు చేస్తున్నదన్నారు. ధూప దీప నైవేద్యముల పథకం ద్వారానే కురుబ ల ఆరాధ్య దైవం బీరప్ప స్వాముల పూజారులకు విడుదల చేసేందుకు బీసీ సంక్షేమ జ్లీ శాఖ మంత్రి సవితమ్మ ప్రభుత్వానికి విన్నవించారు. వినతిని స్వీకరించిన ప్రభుత్వం 750 కురుబల గుడికట్లకు 9 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు మంత్రి సవితమ్మ ఇటీవల కళ్యాణదుర్గం లో జరిగిన శ్రీ కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పేర్కొన్నారు. అయితే అందులో శ్రీ ఆగులూరప్ప స్వామి దేవాలయ పూజారులకు ప్రకటించలేదు. కావున ప్రభుత్వం మరొకసారి పరిశీలించి శ్రీ ఆగులూరు అప్ప స్వామి దేవాలయం పూజారులకు కూడా ధూప, దీప,నైవేద్యం, ఖర్చులకు నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు..

# యాజమాన్య పద్ధతులు పాటిస్తే అరటిలోనూ అధిక దిగుబడులు

### క్షేత్రస్థాయిలో అరటి తోటల పరిశీలన.. కెవికె శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు..

**బెళుగుప్ప, నవంబర్ 25:**
యాజమాన్య పద్ధతులు పాటిస్తే అరటి పంట లోనూ అధిక దిగుబడులు సాధించవచ్చునని కళ్యాణదుర్గం కె వి కే శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బెళుగుప్ప మండలం పరిధిలోని గంగవరం, శీర్పి గ్రామాల్లో రైతులు సాగు చేసిన అరటి పంటను కళ్యాణదుర్గం కె వి కె శాస్త్రవేత్తలు యుగంధర్, కళ్యాణదుర్గం డివిజన్ ఉద్యాన అధికారి కృష్ణ తేజ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ అరటి



గంగవరం, శీర్పి గ్రామాల పరిధిలో రైతులు సాగుచేసిన అరటి పంటలను పరిశీలించిన కెవికె ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్, కళ్యాణదుర్గం డివిజన్ ఉద్యాన అధికారి కృష్ణ తేజ..



గంగవరం, శీర్పి గ్రామాల పరిధిలో రైతులు సాగుచేసిన అరటి పంటలను పరిశీలించిన కెవికె ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్, కళ్యాణదుర్గం డివిజన్ ఉద్యాన అధికారి కృష్ణ తేజ..

రైతులకు నాణ్యత తో కూడిన పంట రావడానికి పాటించాల్సిన జాగ్రత్తలు, సూచనలు వివరించారు తద్వారా క్వాలిటీతో కూడిన అరటి పంటకు బెంగళూరు,హైదరాబాదు మరియు ఇతర మార్కెట్లో రైతులకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుందని వివరించారు. మరియు మరొక వారంలో అరటికి సరైన గిట్టుబాటు ధరలు లభిస్తాయని తెలిపారు. అనంతరం ఉద్యాన శాఖ ప్లాస్టిక్ క్రేట్స్ పండ్ల తోటలకు (250/హెక్టారుకి) మరియు కూరగాయల (100/హెక్టారుకి) పంటలకు కొని బిల్ ఇచ్చినట్లుయితే ఎస్సి/ఎస్టీ/ బీసీ/ఓసీ రైతులకు మరియు మామిడి ఫ్రూట్ కవర్లు 50శాతం రాయితీ కల్పిస్తున్నట్లు %ం% ఎస్సి/ ఎస్టీ రైతులకు అన్ని టార్గెట్స్ అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని ప్రతి ఉద్యాన రైతు సద్వినియోగం చేస్కుకోవాలని కోరారు.అనంతరం ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్ మాట్లాడుతూ అరటి పంటలోని సస్యరక్షణ చర్యలు- చీడపీడల గురించి రైతులకు సలహాలు,సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కె సిబ్బంది, అరటి దళారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు..

# బడా కార్పోరేట్ల లాభాల కోసమే 2025 కేంద్ర విత్తన చట్టం


### రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు..

**బెళుగుప్ప, నవంబర్ 25:**
బడా కార్పొరేట్ విత్తన కంపెనీల లాభాల కోసమే కేంద్ర ప్రభుత్వం "2025 విత్తన చట్టం" ముసాయిదా ఉందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు విమర్శించారు. మంగళవారం బెళుగుప్ప హమాలి ఆఫీసులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు మాట్లాడుతూ కేంద్ర విత్తన చట్టం ముసాయిదాపై సూచనలు, అభ్యంతరాలు, సలహాలు డిసెంబర్ 11వరకు పంపిచాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం కోరిందని చెప్పారు. చట్టాన్ని పరిశీలిస్తే కార్పోరేట్ సంస్థలకు రైతుల నుండి వేలకోట్ల రూపాయలు లాభాలు కొల్లగొట్టేందుకే నూతన విత్తన చట్టం తీసుకు వస్తున్నట్లు స్పష్టమౌతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. 2004లో నాటి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన ముసాయిదా చట్టానికి 2010లో, 2019లో సవరణలు చేసినప్పటికీ నేటికి ఆమోదం పొందలేదని, తిరిగి 2025 విత్తన ముసాయిదా చట్టాన్ని తెచ్చారని తెలిపారు.ఈ ప్రతిపాదిత చట్టంలో కేంద్ర విత్తన కమిటీకి చైర్మెన్ సహా మరో 27 మందిని ఎన్నుకోవాలన్నారు. షెడ్యూల్ 1 పార్ట్ ఎ లో చూపిన నామినేట్ కమిటీలో మెజార్టీ కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్న వారినే నియమిస్తారన్నారు.అలాగే సెక్షన్ 9 ప్రకారం రిజిస్ట్రేషన్ కమిటీ మరియు సబ్ కమిటీలు, సెక్షన్ 10 ప్రకారం వేసే రాష్ట్ర విత్తన కమిటీల ఎంపికలో పారదర్శకత లేదని విమర్శించారు.ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వారినే ఎన్నుకుంటారన్నారు.1966 విత్తన దిగుమతి చట్టం, దాని సవరణ చట్టం 1986 తర్వాత దేశంలోను, రాష్ట్రాలలోను విత్తనోత్పత్తి పెరిగి ప్రస్తుతం అనేక దేశాలకు ఎగుమతి చేస్తున్నామని వివరించారు.టాటా, బిర్లా, ఐటిసి లాంటి సంస్థలే కాక విదేశీ కార్పోరేట్ సంస్థలైన మోన్శాంటో,బేయర్, డూ-పాయింట్, సింజెంటా, కార్గిల్




సంస్థలు విత్తన రంగంపై పూర్తి పట్టు కలిగి ఉన్నాయన్నారు.విత్తన ధరలను ఇష్టారీతిగా పెంచటం, నాణ్యత లేని విత్తనాలను, పాలినేషన్ తక్కువ ఉన్న విత్తనాలను రైతులకు అంటగట్టి లాభాలు సంపాదిస్తున్నారన్నారు. రైతుల పంటల ఉత్పాదకతను దెబ్బతీస్తున్నారని చెప్పారు. వీటి నియంత్రణకు గత ప్రభుత్వాలు జంకి విత్తన చట్టం తేవడానికి ముందుకు రాలేదన్నారు.వాస్తవానికి విత్తన చట్టం రాజ్యాంగం రీత్యా రాష్ట్ర జాబితాలోనిదని చెప్పారు.ప్రస్తుత ముసాయిదాలో సెక్షన్ 16 (3) ప్రకారం విత్తనాలను వాణిజ్యపరంగా రైతులకు విడుదల చేయటానికి దేశంలోనూ, ఇతర దేశాలలోనూ పరిశోధనలు చేయవచ్చని చెప్పిందన్నారు. దేశంలో 7 వాతావరణ జోన్స్ ఉన్నాయని, ఆ జోన్లలో విత్తన పరిశోధన జరిపిన విత్తనాలే రైతులకు ఉపయోగపడ్డాయని, విదేశీ వాతావరణంలో జరిగిన ప్రయోగాలు ఉపయోగపడవు అని వివరించారు.గతంలో బిటి విత్తనాల వలన రైతులు నష్టపోయారని, తిరిగి విదేశీ టెక్నాలజీకే అవకాశం కల్పిస్తున్నారని విమర్శించారు.కంపెనీలు నాణ్యత లేని విత్తనాలు సరఫరా చేస్తే లైసెన్సులు రద్దు చేయటం, జైలు శిక్షలు విధించటం లాంటి పెనాల్టీలు ముసాయిదాలో లేకపోవడం వలన రైతులకు నష్టం జరుగుతుందని చెప్పారు. అమెరికా లాంటి సామ్రాజ్య వాద దేశాల ఒత్తిడికి లొంగి విత్తన చట్టం రూపొందించినట్లు తెలుస్తోందన్నారు.రైతుల ప్రయోజనాలకు అనుకూలంగా, దేశీయ టెక్నాలజీని వినియోగించి వాతావరణ జోన్లలో ప్రయోగాలు, పరిశోధనలు చేసి రైతులకు అందించే విధంగా విత్తన చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. విత్తన నాణ్యతపై, జెర్మినేషన్ పై స్పష్టత ఉండాలన్నారు.రాష్ట్రాల స్థాయిలో నిపుణులతో సమావేశాలు ఏర్పాటు చేసి విత్తన చట్ట ముసాయిదాను రూపొందించాలని కోరారు. కార్పోరేట్ సంస్థలు ఇప్పటికే రైతులను విత్తనాల నుండి మార్కెట్ వరకు ఏటా వేల కోట్లు దోచుకుంటున్నాయని,అందుకు అవకాశం లేకుండా నూతన విత్తన చట్టం ద్వారా రైతులకు రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# వారణాసి లెవల్లో ఎన్టీ ఆర్..నీల్ మూవీ ప్రమోషన్..?



వారణాసి మూవీ టైటిల్‌ను భారీ ఈవెంట్ ద్వారా ప్రకటించిన విషయం తెలిసిందే. భారతీయ సినిమా ప్రమోషన్స్‌కు ఇది కొత్త నిర్వచనంగా మారింది. ఈ వినూత్న ప్రయత్నం దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, హాలీవుడ్ మీడియా దృష్టిని కూడా ఆకర్షించి గ్లోబల్ లెవెల్‌లో పెద్ద చర్చగా మారింది. సాధారణంగా టైటిల్స్‌ను పోస్టర్, గ్లింప్స్ లేదా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ప్రకటిస్తారు. కానీ వారాణాసి యూనిట్ మాత్రం పాత్రలు, కథ, థీమ్ వివరించే క్రమంలో స్టేజ్ ఈవెంట్ ఏర్పాటు చేసి ప్రమోషన్‌లో కొత్త మైలురాయి సృష్టించింది. దీనికి మంచి రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ఇదే స్ట్రాటజీని ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న సినిమాకి ఉపయోగించనున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ టైటిల్‌పై భారీ ఆసక్తి నెలకొనగా, మూవీకి డ్రాగన్ అనే పేరు ఖరారు చేసినట్టు టాక్ వినిపిస్తుంది. అయితే డ్రాగన్' పేరు ఇంకా నిర్ధారణ కాలేదని మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ రవి శంకర్ స్పష్టం చేశారు. 'డ్రాగన్ కూడా ఓ ఆప్షన్ మాత్రమే. అధికారికంగా ఏ టైటిల్ ఫైనల్ కాలేదు. ఇది పూర్తిగా అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్. ప్రశాంత్ నీల్ విజన్‌లో ఎన్టీఆర్ కొత్త అవతరం చూపించ బోతున్నాడు. టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వారణాసి మాదిరిగానే ప్రాజెక్ట్‌కి తగ్గ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తామని తెలిపారు. ఫిల్మ్ ప్రమోషన్‌లో భారీ ఈవెంట్ మోడల్ ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తోంది. సినిమా థీమ్‌ను స్పష్టంగా ప్రేక్షకులకు చెప్పే అవకాశం కలుగుతుంది. ఇలా చేస్తే గ్లోబల్ ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంటుంది. హాలీవుడ్ మీడియా సహా విదేశీ ప్రెస్ అటెన్షన్, తక్కువ సమయంలో భారీ బజ్ క్రియేట్ చేయగలగడం, కంటెంట్‌పై తప్పుదారులు వెళ్లకుండా క్లారిటీ ఇవ్వడం కొత్త ట్రెండ్‌ను ఆమోదించేలా చేశాయి. వారణాసి ఈవెంట్ తర్వాత భారతీయ సినీ పరిశ్రమలో 'టైటిల్ రివీల్ ఈవెంట్' అనే కొత్త ప్రమోషనల్ ట్రెండ్ ప్రారంభమైంది. అదే మోడ్‌లో ఎన్టీఆర్ -నీల్ ప్రాజెక్ట్ కూడా అడుగులు వేస్తుండటం అభిమానుల్లో భారీ అంచనాలను పెంచింది.

# నెట్ ఫ్లిక్స్‌లో మాస్ జాతర



మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 75వ చిత్రం 'మాస్ జాతర'. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా కనిపించిన ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహించాడు. అక్టోబరు 31న ప్రీమియర్స్ తో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. కానీ ప్రీమియర్ షో నుండే ఈ సినిమా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. రొటీన్ రెగ్యులర్ కథ, బోరింగ్ స్క్రీన్ ప్లేతో ఆడియెన్స్ కు విసుగుతెప్పించాడు దర్శకుడు. రాజేంద్ర ప్రసాద్ క్రింజ్ కామెడి నవ్వుతెప్పించకపోగా విసిగించింది. కనీసం మినిమం వసూళ్లు కూడా రాబట్టలేక రవితేజ కెరీర్ లో మరో డిజాస్టర్ గా మిగిలింది. రిలీజ్ కు ముందే మాస్ జాతర డిజిటల్ రైట్స్ ను నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. థియేటర్ లో ఫ్లాప్ అయినా ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ నెల 28 నుండి నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురాబోతుంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ తీసుకువస్తుంది నెట్ ఫ్లిక్స్. థియేటర్ లో రిలిజ్ అయిన 28 రోజుల తర్వాత మాస్ జాతర ను స్ట్రీమింగ్ చేస్తుంది నెట్ ఫ్లిక్స్.

# రాజాసాబ్ పాటకు భారీగా వ్యూస్..లైక్స్




మూవీపై నిర్మాతల్లో పెరిగిన విశ్వాసం

ప్రభాస్ హీరోగా పాన్ ఇండియా సినిమా ది రాజా సాబ్ పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. గత ఏడాది కల్కితో వరల్డ్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ప్రభాస్ సినిమాపై అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి రిలీజ్‌గా ఈ సినిమా సిద్ధమవుతుండటంతో హైప్ మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, చిత్రబృందం నుంచి వచ్చిన తొలి పాట నవంబర్ 23 విడుదలైంది. కొంత ఆలస్యంగా వచ్చినప్పటికీ, ఆన్‌లైన్‌లో పాటకు మంచి స్పందన లభించింది. టాప్ రికార్డులను బద్దలు కొట్టకపోయినా,ఈ పాటకు వచ్చిన వ్యూస్, లైక్స్ మాత్రం ఆకట్టుకునే స్థాయిలో ఉన్నాయి. విడుదలైన తొలి 24 గంటల్లో ఈ పాటకు దాదాపు 14.92 మిలియన్ వ్యూస్, 335.4ఐ లైక్స్ వచ్చాయి. ఇది పెద్ద రికార్డ్ కాకపోయినా, ఆలస్యంగా వచ్చిన పాటకు ఇవి గుడ్ నెంబర్స్‌గా పరిగణిస్తున్నారు. ప్రభాస్ తాజాగా చేసిన సినిమాలతో పోలిస్తే, ఈ పాటలో ఆయన లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా, పాట యూట్యూబ్‌లో విడుదలైన తర్వాత కేవలం 23 నిమిషాల్లో 100ఐ లైక్స్ చేరుకోవడం పాటకు వచ్చిన వేగవంతమైన రెస్పాన్స్‌ను సూచిస్తోంది. ఇది ప్రభాస్ క్రేజ్‌కి నిదర్శనమని అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. పాట విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని విమల్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీనింగ్‌కు భారీగా అభిమానులు హాజరై మాస్ సెలబ్రేషన్స్ చేశారు.


ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. దీంతో 'ది రాజా సాబ్'పై అంచనాలు మరింతగా పెరిగాయి. త్వరలో రానున్న ట్రైలర్, మిగతా పాటలు ఎలా ఉండబోతున్నాయి, సంక్రాంతి సీజన్‌లో ఈ సినిమా ఎంతటి మాస్ స్టార్మ్ సృష్టించబోతుందో అనే ఆసక్తి పెరుగుతోంది.

# భాగ్యశ్రీ తో డేటింగ్ అంతా ఉత్తిదే

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ హీరోయిన్ జంటగా వస్తున్న మూవీ ఆంధ్రాకింగ్ తాలూకా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ సినిమా మొదలైనప్పటి నుంచి రామ్, భాగ్య శ్రీ డేటింగ్ లో ఉన్నారంటూ ఓ రేంజ్ లో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరూ ప్రైవేట్ గా కలుసుకుంటున్నారని.. విదేశాలకు టూర్లకు వెళ్తున్నారంటూ రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇక మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో వరుస ప్రమోషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్.. దీనిపై క్లారిటీ ఇచ్చారు. డేటింగ్ రూమర్లు అన్నీ ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. భాగ్య శ్రీ తనకు మంచి ఫ్రెండ్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా కోసం నేను స్వయంగా ఓ లవ్ సాంగ్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య ఏదో ఉందని అంతా అనుకుంటున్నారు. భాగ్య శ్రీపై ఇంట్రెస్ట్ లేకుండా ఇంత మంచి సాంగ్ రాయడు కదా అని అంతా అనుకుంటున్నారు. కానీ భాగ్యశ్రీని మా సినిమా కోసం తీసుకోక ముందే ఆ పాట రాశాను. సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రల మధ్య అంత మంచి బాండింగ్ ఉంటుంది కాబట్టే ఆ పాట బాగా వచ్చింది. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. భాగ్య శ్రీ మంచి యాక్టర్ అంటూ చెప్పాడు రామ్. భాగ్య శ్రీ కూడా ఇదే విషయంపై స్పందిస్తూ.. రామ్ తనకు మంచి ఫ్రెండ్ మాత్రమే అని తెలిపింది. రజనీకాంత్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి చెన్నైలో పెరిగాను. ఆయన సినిమాలన్నీ చూసేవాడిని. 'బాషా' సినిమా అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సినిమాకు 100వ రోజు కూడా టికెట్స్ దొరకలేదు. చివరి నిమిషంలో రెండు టికెట్స్ దొరికాయి. దీంతో నేను మా ఫ్రెండ్ వెళ్లాం. ఆరోజు థియేటర్‌లో అభిమానులు ఆ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడం చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే వాళ్లు ఆ సినిమాను ఎన్నోసార్లు చూసి ఉంటారు. డైలాగులు కూడా తెలిసిపోయి ఉంటాయి. అయినా అందరూ ఆసక్తిగా చూడడం చూసి నేను షాకయ్యానని రామ్ తెలిపాడు. ఎవరైనా సక్సెస్ కావాలంటే వారికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎవరికి వారు తాము చేసే పని మీద శ్రద్ధ కలిగిఉండాలి. అలాగే దానికోసమే పుట్టాం అనిపించేలా చాలా కష్టపడాలి. నాకు ఆ రెండు లక్షణాలు ఉన్నాయి. అందుకే ఎప్పటికైనా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నాడు.




# 23న అఖండ -2 ప్రీ రిలీజ్ ఈవెంట్





28న అఖండ-2 ప్రీరిలీజ్ ఈవెంట్

ముఖ్య అతిథింగా రానున్న సిఎం రేవంత్

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబోలో అఖండకు సీక్వెల్ గా వస్తున్న చిత్రం 'అఖండ-2. ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సంచలనం సృష్టించింది. ఇటీవల వచ్చిన ఈ సినిమా ఫస్ట్ సింగిల్ జాజికాయ జాజికాయ భారీ వ్యూస్ రాబట్టిన ఈ సెన్సేషన్ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. డిసెంబర్ 5న అఖండ 2 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కు రెడీ అయింది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో జోరు పెంచింది టీమ్. అందులో భాగంగానే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 28న నిర్వహించబోయే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా రాబోతున్నారు. ఇందుకు సంబంధించి అనౌన్స్ మెంట్ కూడా రాబోతుంది. అలాగే ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని కూడా మరో అతిథిగా పిలిచేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. కానీ బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉండడం వల్ల రావడం కుదరడం లేదట. సినిమా రిలీజ్ అయ్యాక సక్సెస్ మీట్ కి బన్నీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు డిసెంబరు 4న రాత్రి నుంచే ప్రీమియర్లు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గ అనుమతుల కోసం నిర్మాతలు ఎదురు చూస్తున్నారు.

# హారిణ్యారెడ్డితో రాహుల్ పెళ్లి



సంగీత్ వేడుకల్లో క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ రాక

స్టార్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తనకి కాబోయే భార్య హరిణ్యా రెడ్డికు ఇచ్చిన స్పెషల్ గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. నవంబర్ 27న జరగనున్న వారి వివాహం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. సంగీత్ వేడుకలు అట్టహాసంగా జరుగుతున్న ఈ సమయంలో రాహుల్ ఇచ్చిన సర్‌ప్రైజ్‌కి హరిణ్య తెగ ఫిదా అయింది. టీమ్‌ఇండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ని స్వయంగా సంగీత్ వేడుకకు ఆహ్వానించి, తన కాబోయే భార్యకు రాహుల్ స్పెషల్ ట్రీట్ ఇచ్చాడు. చాహల్‌ను చూసి హరిణ్య ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హరిణ్య తన సోషల్ మీడియాలో .. ఇంత పెద్ద గిఫ్ట్ నా జీవితంలో మర్చిపోలేను. థ్యాంక్ యూ రాహుల్! అంటూ చాహల్‌తో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. హరిణ్యా రెడ్డి చాహల్‌కు వీరాభిమాని. ఆమె తన పోస్ట్‌లో మా సంగీత్‌కు వచ్చి మా వేడుకను ప్రత్యేకం చేసినందుకు చాహల్ గారికి ధన్యవాదాలు అని రాసింది. ప్రస్తుతం రాహుల్ సిప్లిగంజ్, హరిణ్య రెడ్డి, క్రికెటర్ చాహల్ కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా, వీటిని చూసిన అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల రాహుల్, హరిణ్యా కలిసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన విషయం తెలిసిందే. హరిణ్యా రెడ్డి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోదరుడి కుమార్తె. నిశ్చితార్థం సమయంలో కూడా రాహుల్ ఆమెకు ఖరీదైన హ్యాండ్‌బ్యాగ్ గిఫ్ట్ చేసి అందరినీ ఆకట్టుకున్నాడు. నవంబర్ 27 ఉదయం 5 గంటల సమయంలో వీరి వివాహం జరగనుందని తెలుస్తుంది. కాగా, 'నాటు నాటు' పాట ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ సిప్లిగంజ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అభినందించిన విషయం తెలిసిందే.బోనాలు, వినాయక చవితి స్పెషల్ పాటలతో రాహుల్‌కు అపారమైన క్రేజ్ ఉంది. ఓల్డ్ సిటీ నుంచి మొదలైన అతని ప్రయాణం ఆస్కార్ స్థాయిని తాకింది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.